జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# సాధారణ విపత్తులా ఈ విపత్తును చూడకండి

- ఉదారంగా సాయం చేయండి
- ప్రజలు భారీగా నష్టపోయారు.... రైతులు కుదేలయ్యారు
- ప్రజలను తిరిగి నిలబెట్టేలా కేంద్రం సాయం చేసేలా చూడండి
- వరద నష్టం అంచనాలపై వచ్చిన కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విన్నపం
- ప్రభుత్వ సహాయక చర్యలు భేష్... ప్రజలు కుదుటపడుతున్నారు
- వరద కష్టాలపై ప్రజల్లో అసహనం, ఆవేశం కనిపించలేదు
- ప్రభుత్వంపై నమ్మకం కనిపించింది
- క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం సీఎంతో కేంద్ర బృందం

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఊహించని విపత్తు తలెత్తి...అపార నష్టాన్ని, కష్టాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్రం ప్రజలను ఆదుకునేందుకు ఉదారత చూపాలని సీఎం కోరారు. వరద నష్టాలపై అంచనాల కోసం ఏర్పాటైన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమైంది.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చిన ఈ విపత్తును సాధారణ విపత్తులా, గతంలో వచ్చిన వరదల్లా చూడవద్దని అన్నారు. రికార్డు స్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని...కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందాన్ని కోరారు. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని, పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని సీఎం అన్నారు.

ప్రాణ, ఆస్థి నష్టంతో పాటు...తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేక ప్రాణభయంతో తీవ్ర క్షోభను అనుభవించారని సీఎం చెప్పారు. ప్రజలను తిరిగి నిలబెట్టేలా కేంద్రం సాయం చేసేలా చూడమని కేంద్ర బృందాన్ని కోరారు. రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదు. గరిష్టంగా 11.90 లక్షల క్యూసెక్కుల వరదకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజీని నిర్మించారు.

మొన్న కురిసిన వర్షాలకు 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఇదే ఇప్పటి వరకు రికార్డు స్థాయి వరద. కృష్ణా నదికి ఒక వేళ 14 లక్షల క్యూసెక్కుల వరద వస్తే పరిస్థితి ఏంటి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. వరదల్లో ప్రజలు పడిన బాధలు చూసి చలించిపోయాం. మంత్రులు, అధికారులు అంతా క్షేత్ర స్థాయిలో ఉండి మిగతా.. 3లో





# ఇదేమి రాజ్యం?

**( మార్తి సుబ్రహ్మణ్యం)**

**కామెంట్**



మహానగర నట్ట నడివీధిలో ఒక శాసనసభ్యుడి ఇంటిపై.. మరో శాసన సభ్యుడు అనుచరులతో కలసి బహిరంగంగా దండయాత్ర చేసి, ఆయన ఇంటిపై దాడికి దిగిన దృశ్యాలు చూసిన వారికి.. అసలు మనం ఎక్కడున్నాం? ప్రజాస్వామ్యంలో ఉన్నామా? బంగ్లాదేశ్‌లో ఉన్నామా? అసలు పోలీసులు పనిచేస్తున్నారా? అన్న సందేహం మెడమీద తల ఉన్న ఎవరికైనా స్ఫురిస్తుంది.

తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై.. అదే పార్టీ బీఫారంపై గెలిచి, ఇటీవల కాంగ్రెస్‌లో చేరి పీఏసీ చైర్మన్‌గా ఎంపికయిన అరికెపూడి గాంధీ, ఆయన అనుచరమూక చేసిన దాడి..



మనం ప్రజాస్వామిక లక్షణాలకు దూరమవుతున్న హెచ్చరిక సంకేతమే.

రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ.. మహాత్మాగాంధీ గారి అహింసా సిద్ధాంతాన్ని అమలుచేస్తూ..పదేళ్ల నుంచీ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న అభినవ 'మహాత్మా'గాంధీ, ఇటీవలే బీఆర్ఎస్ 'కారు' దిగి కాంగ్రెస్ చేతిలో చెయ్యేశారు. అందుకు ప్రతిఫలంగా ఆయనకు విపక్షానికి ఇచ్చే పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్‌గిరీ దక్కింది. సహజంగా ఈ పీఏసీ పదవి విపక్షాలకే ఇస్తుంటారు. అంటే ఆయన ఎలాగూ విపక్షం నుంచే వచ్చారు కాబట్టి, విపక్షానికే ఆ హోదా ఇచ్చామని చెప్పుకునే అతి తెలివి అది!

పార్లమెంటులో సంఖ్య తక్కువ ఉన్న కాలం నుంచీ, తగినంత సంఖ్యాబలం వచ్చేవరకూ అది కాంగ్రెసుకే దక్కింది. అది రాజ్యాంగం పట్టుకుని మిగతా.. 2లో

## కౌశిక్ వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించాల్సిందే

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్

**ఢిల్లీ,మహానాడు:**

"బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ... వారికి టిక్కెట్లు ఇవ్వవద్దా? బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు . నేను తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డని. ఎక్కడి నుంచో వచ్చి మా గడ్డ మీద



కూర్చొని సవాల్ విసిరితే చూస్తూ కూర్చుంటామా? అని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అన్న విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కౌశిక్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పీఏసీ పదవిని తాము ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను స్పీకర్ ప్రకటించారని, అప్పుడు ఆ పార్టీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ చైర్మన్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉండగా, అక్బరుద్దీన్‌కు ఆ పదవిని ఎలా ఇచ్చారో చెప్పాలని రేవంత్ ప్రశ్నించారు.



03 — ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి



03 — రంగంలోకి అబ్బులు టీం



05 — వరద బాధితులకు విరాళాల వెల్లువ



07 — సీతారాం ఏచూరి కన్నుమూత



9 — అండగా ఉండేందుకు కదిలిన దాతలు



03 — శవరాజకీయాలతో నోరు పారేసుకుంటే ఊరుకోం

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు

- గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఏర్పాటుకు ప్రోత్సాహం
- హార్టికల్చర్, ఆక్వాఫుడ్ ప్రాసెసింగ్‌కు సహకారంతో రైతులకు లబ్ధి
- వ్యవసాయ ఉత్పత్తులకు ఆహారశుద్ధ ద్వారా విలువపెంపు కార్యక్రమం
- ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి,మహానాడు:**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి...పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. మిగతా.. 2లో



10 లో

## జగన్ అనాలోచిత నిర్ణయాలు - లోకేష్ దిద్దుబాటు చర్యలు



# విద్యుత్ కొనుగోలుకు బిడ్లు వేయకుండా నిలిపివేసిన పవర్ ఎక్స్ఛేంజీలు

- విద్యుత్ సంస్థల నెత్తిన మరో గుది బండ
- ఉదయం నుంచి తెలంగాణ డిస్కంలను విద్యుత్ కొనుగోలుకు బిడ్లు వేయకుండా నిలిపివేసిన పవర్ ఎక్స్ఛేంజీలు
- ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన రూ.261 కోట్లు చెల్లించాలని ఫిర్యాదు చేసిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్
- ఫిర్యాదు ఆధారంగా తెలంగాణ డిస్కంలను విద్యుత్ బిడ్లలో పాల్గొనకుండా అడ్డుకున్న నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్
- హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం
- అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవటంతో సమస్య

**హైదరాబాద్,మహానాడు:**

ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మిగతా.. 2లో

# ఇది రేవంత్ రెడ్డి చేయించిన దాడే

- ఎటు పోతోంది మన రాష్ట్రం?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**



పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా? ఎటు పోతోంది మన రాష్ట్రం? ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధేస్తోంది. కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గుండాలతో దాడి చేయిస్తారా? ఇందిరమ్మ రాజ్యమంటే ఎమ్మెల్యేకు కూడా రక్షణ లేకపోవటమేనా?

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందునే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేశారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడే. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటి ఉడుత ఊపుల దాడులకు బెదరం.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై మిగతా.. 3లో

# హామీలను ఎగ్గొట్టడమే ప్రజాపాలనకు గీటురాయా?

- సిక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ కు లేదు
- ఐఎన్సీ అంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్
- రాహుల్ అధికారంలోకి వస్తే దేశాన్ని మళ్లీ ముక్కలు చేస్తాడు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ 'హైడ్రా'మా
- అక్రమ నిర్మాణాలని తెలిసి అధికారులెట్లా పర్మిషన్ ఇచ్చారు?
- అనుమతి ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్య తీసుకోవడం లేదు?
- మేం హైడ్రాకు వ్యతిరేకం కాదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- సభ్యత్వ నమోదులో సంచలనం సృష్టించా లని బీజేపీ కార్యకర్తలకు పిలుపు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు
- జనరల్ బజారులో తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్

2 లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ॥



## నూతన పార్లమెంటులో మొదటి అంతస్తులో టీడీపీకి కార్యాలయం



**ఢిల్లీ,మహానాడు:**
ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీకి నూతన పార్లమెంటులో నూతన కార్యాలయం కేటాయించారు. ప్రస్తుత లోక్‌సభలోని వివిధ పార్టీలకు పార్లమెంటరీ పార్టీ కార్యాలయాల కేటాయింపులో భాగంగా టీడీపీకి కేటాయింపు జరిగింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో తెలుగుదేశం పార్టీకి కార్యాలయం ఇచ్చినట్టు తెలిపింది. మొదటి అంతస్తులోని ఎఫ్09 నుంచి ఇకపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో ప్రధాని, కేంద్ర మంత్రుల కార్యాలయాలు ఉన్నాయి. గతంలో పాత పార్లమెంటులో (సంవిధాన్ సదన్) టీడీపీ కార్యాలయం ఉండేది.

## హామీలను ఎగ్గొట్టడమే ప్రజాపాలనకు గీటురాయా?

**హైదరాబాద్,మహానాడు:**
సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరమన్నారు. తెలంగాణలో ఇన్నాళ్లు కొనసాగిన పాలన ప్రజా కంటక పాలన అని కాంగ్రెస్ అంగీకరించినట్లేనా? అని ప్రశ్నించారు. విదేశాల్లో భారత్ ను కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు.

సిక్కులను ఊచకోత కోసిన చరిత్ర కాంగ్రెస్ సొంతమని, వారి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. అక్రమ నిర్మాణాలను మీరు కూలుస్తారా? మమ్ముల్ని కూల్చమంటారా? అంటూ సీఎం హెచ్చరించడం సిగ్గు చేటన్నారు. అక్రమ నిర్మాణాలని తెలిసి అధికారులు ఎట్లా అనుమతి ఇచ్చారు? వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

మధ్యాహ్నం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్దకు వచ్చిన బండి సంజయ్ కుమార్ జిల్లా పార్టీ నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి సికింద్రాబాద్ జనరల్ బజారులోని బట్టలు, బంగారు దుకాణాల వద్దకు తిరుగుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాన్య



ప్రజలను, ఆటో డ్రైవర్ సహా పలువురి వద్దకు వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు తీసుకోవాలని కోరారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఏమన్నారంటే..సభ్యత్వ నమోదులో తెలంగాణలో సంచలనం సృష్టిస్తాం. బీజేపీ కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరుతున్నా.

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరం. మరి ఇన్నాళ్లు చేసిన పాలన ఏమిటి? ప్రజా కంటక పాలన కొనసాగిస్తున్నారని మీరే అంగీకరించినట్లయింది. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే ప్రజా పాలనా? రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నడ్డి విరగ్గొట్టడమే ప్రజా పాలనా?

ఉద్యోగులకు ఇస్తామన్న టీఏ, డీఏ, పీఆర్సీ ఇవ్వకుండా మోసం చేయడమేనా ప్రజా పాలనా? రోడ్లమీద పసిపిల్లలను కుక్కలు పీక్కుతింటున్నా పట్టించుకోకపోవడమే ప్రజా పాలనా? ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తుంటే... వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న హైడ్రామాయే ప్రజా పాలనా?

అక్రమ నిర్మాణాలను మీరే కూలుస్తారా? మమ్ముల్ని కూల్చమంటారా? అని సీఎం చెప్పడం ఆశ్చర్యమేస్తుంది? అవి అక్రమ నిర్మాణాలని తెలిసి అధికారులెట్లా పర్మిషన్ ఇచ్చారు? రిజిస్ట్రేషన్ ఎట్లా చేశారు? బ్యాంకుల నుండి లోన్లు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే కూలుస్తారా? ప్రభుత్వ నిర్వాకంవల్లే ఇయాళ అక్రమ నిర్మాణాలు వెలిశాయి కదా?

మరి అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారో ముందు సమాధానం చెప్పాలి. 6 గ్యారంటీలపై దృష్టి మళ్లించడానికి హైడ్రా పేరుతో హైడ్రామాలాడు తున్నారు. దీనిపేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తిట్టుకుంటూ కొట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు.

రాహుల్ గాంధీ విదేశాల్లో ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్ధం కావడం లేదు. విదేశాలకు వెళ్లి స్వదేశాన్ని విమర్శిస్తారా? గతంలోనూ విదేశాలకు వెళ్లి భారత్ ప్రమాదంలో ఉంది. జోక్యం చేసుకోవాలని పాశ్చాత్య దేశాలను కోరిన మూరు?డు రాహుల్ గాంధీ.

మొన్న అమెరికాకు వెళ్లి భారత ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. మోదీకి అనుకూలంగా ఉండటంవల్లే బీజేపీకి సీట్లు వచ్చాయని చెప్పడం ఎంత వరకు కరెక్ట్? ఆయనకు ఈ దేశ చట్టాలు, న్యాయస్థానాలు, ఎన్నికల వ్యవస్థపై నమ్మకం లేకపోవడం సిగ్గు చేటు.

సిక్కులు తలపాగా, కడియం పెట్టుకునే పరిస్థితి లేదని రాహుల్ గాంధీ చెప్పడం సిగ్గు చేటు. సిక్కులను ఊచకోత కోసి దుర్మార్గంగా వ్యవహరించిందే రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరాగాంధీ. సిక్కుల గురించి మాట్లాడే నైతిక అర్హత రాహుల్ గాంధీకి లేనేలేదు. దేశాన్ని చీల్చాలని కుట్ర చేసే వాళ్లతో రాహుల్ గాంధీ చేతులు కలుపుతున్నడు. అందుకే ప్రత్యేక దేశం కావాలని భారత్ ను చీల్చాలనుకుంటున్న టెర్రరిస్టు సంస్థలు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సమర్ధిస్తున్నాయి.

దీనిని బట్టి రాహుల్ కు, టెర్రరిస్టు సంస్థలకు లింకులున్నాయని అనుమానం వస్తోంది. అసలు ఇప్పుడున్న కాంగ్రెస్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కానేకాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీయే దేశాన్ని మూడు ముక్కలు చేసింది. రాహుల్ గాంధీ పొరపాటున అధికారంలోకి వస్తే మళ్లీ 7 ముక్కలు చేసే ప్రమాదముంది. రిజర్వేషన్లను ఎత్తేస్తామంటూ రాహుల్ గాంధీ అడ్డగోలుగా మాట్లాడుతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు స్పందించరు?

జమ్మూ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ను మళ్లీ తీసుకురావాలని, రెండు జెండాలుండాలని కోరుకునే పార్టీలతో కాంగ్రెస్ జట్టుకట్టడం సిగ్గు చేటు. అందుకే ప్రతి భారతీయుడు కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు, రాహుల్ దేశ ద్రోహ వ్యాఖ్యలపై స్పందించాలని కోరుతున్నా. దేశ ద్రోహ వ్యాఖ్యలు చేస్తున్న రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో దేశం వదిలి వెళ్లాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నా.

మేం హైడ్రాకు వ్యతిరేకం కాదు. కానీ పేద, మధ్య తరగతి ఇండ్ల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. పేదల పొట్టకొడితే సహించేది లేదు.



**అరెస్ట్ చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి తదితర ప్రముఖులను రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు**

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి..**

ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి..వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్‌ఎంఈ పార్కులను త్వరితిగతిన పూర్తి చేసి...వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రలమ ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు.

ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు.

రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్‌ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా....అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సీఎం అదేశించారు.

నిర్దేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే....ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే.....చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్‌ఎంఇలతో అనుసంధానం చేయాలని...వారిని ప్రోత్సహించాలని అన్నారు.

ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్ ను ఇవ్వాల్సిన అవసరం ఉందని...దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యాచరణ అమలు చేయాలన్నారు.



ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్లను పూర్తి చేయాలన్నారు. ఎంఎస్‌ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

## ఆహారశుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు

**రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్పత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు.**

**ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని....వాటిని ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.**

**ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్‌ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సిఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.**

# ఇదేమి రాజ్యం?

**మొదటి పేజీ తరువాయి..**

తిరుగుతున్న రాహుల్‌బాబాకు తెలియనిది కాదు. కానీ రాహులబ్బాయి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో మాత్రం, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు పీఏసీ ఇవ్వడం ఏమిటన్నది మర్యాదస్తుల సందేహం.

సరే.. ఇవి దర్మాధర్మాలు, సత్సంప్రదాయాల గురించి మాట్లాడుకునే మంచి రోజులు కావు కాబట్టి.. సంఖ్యాబలమే న్యాయానికి కొలమానం కాబట్టి, పాతరేసిన ఆ పాత ముచ్చట్లు అనవసరం. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఆ పదిమంది ఎమ్మెల్యేలు కూడా.. కేసీఆర్ భాషలో చెప్పాలంటే.. 'నియోజకర్గ అభివృద్ధి' కోసం నిస్సిగ్గుగా కండువాలు కప్పేసుకున్నారు. మరేటి సేత్తాం?

దాన్ని విపక్షంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీలు గత్తర చేయడం సహజం. పార్టీ ఫిరాయించిన వారికి సిగ్గు ఎగ్గు ఉంటే పదవులకు రాజీనామాలు చేసి, మళ్లీ పోటీచేయాలని బీఆర్ఎస్ గొంతులు గాయి చేయడమే వింత. తన రాజ్యంలో ఏకంగా కాంగ్రెస్–టీడీపీ శాసనసభాపక్షాలనే మింగేసి.. పార్టీ మారిన వారికి మంత్రి పదవులిచ్చి.. కాంగ్రెస్‌కు దక్కాల్సిన అదే పీఏసీ చైర్మన్ పదవిని, తన మిత్రపక్ష మజ్లిస్‌కు ఇచ్చిన తెలంగాణ జాతిపిత పార్టీ.. ఇప్పుడు ప్రజాస్వామ్యం.. పార్టీ ఫిరాయింపులు.. రాజ్యాంగం గురించి నీతిసూక్తముక్తావళి వినిపించడం రోత. తాను చేస్తే సంసారం. ఎదుటివాడు చేసేది వ్యభిచారం అంటే ఎలా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గుంజేసుకుని, దానికి తగినంత సంఖ్యాబలం లేనందుకే మజ్లిస్‌కు పీఏసీ ట్కచె ర్మన్ ఇచ్చామనే పత్తిత్తు కబుర్లు ఇప్పుడు చెప్పినా ఫాయిదా లేదు.

ఇక తన పార్టీలోకి ఎవరొచ్చినా రాజీనామా చేసి రావాల్సిందేనని, సగర్వంగా చెప్పుకునే పువ్వుపార్టీ.. టీడీపీ నుంచి జంపయిన రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయకుండానే కమలతీర్థం ఇచ్చింది. ఇప్పుడు అలాంటి 'విలువల మడిబట్టల పార్టీ' కూడా, ఫిరాయింపుల గురించి టన్నుల కొద్దీ కన్నీరు కార్చడం వింతలో వింత.

'తెలంగాణ జాతిపిత' కేసీఆర్ ఏలుబడిలో, ఈ ఫిరాయింపులకు ఒక గంభీరమైన–భావోద్వేగ నిర్వచనం ఉండేది. దానిపేరు 'నియోజకవర్గ అభివృద్ధి'! 'తెలంగాణ రాష్ట్రం నక్కలపాలు కాకూడదన్న కోరిక'. ఈ రెండు పదాలే అప్పట్లో టీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీ ఎమ్మెల్యేలు ఫిరాయించేందుకు ప్రాతిపదికయ్యాయి.

కేసీఆర్ కూడా "నియోజకవర్గ అభివృద్ధి కోసం.. పోరాడి సాధించుకున్న తెలంగాణ నక్కలపాలు కాకుండా ఉండాలన్న కోరికతో పార్టీ మారితే తప్పేంటి? మీరు కూడా మారాలి"అని మీడియాకు క్లాసులిచ్చిన రోజులున్నాయి. ఫిరాయింపులపై ఆయన భాష్యమే, ఇప్పటికీ విజయవంతంగా నడుస్తున్నప్పుడు ఇంకా ఆ గాయగత్తరెందుకు? నీవు నేర్పిన విద్యనే నీరజాక్ష!

అప్పట్లో పార్టీ మారి వచ్చే వారితో ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయించి కండువా కప్పి ఉంటే, కేసీఆర్ ప్రతిష్ఠ ఆకాశానికి పోటీపడేది. మిగిలిన వారూ అదే సంప్రదాయం అనుసరించేవారు. మరి ఇప్పుడు ఆ అవకాశం లేదు కదా? తాను పాటించని నైతిక విలువలను, ఎదుటివారి నుంచి ఆశించడం అన్యాయం మాత్రమే కాదు. అత్యాశ కూడా!

సరే.. పార్టీ మారిన అరికపూడి గాంధీ.. తాను పార్టీ మారలేదని, సీఎం రేవంత్‌రెడ్డి పనిలేక ఖాళీగా ఉంటే.. గుడిలో అమ్మవారికి వేసే శాలువను, ఆయన చేతికిచ్చి కప్పించుకున్నానే తప్ప అది కాంగ్రెస్ కండువా కానేకాదని సెలవిచ్చారు. సరిగ్గా.. ఇక్కడే రేవంత్‌రెడ్డికి.. 'ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి. కర్రుకాల్చి వాతపెట్టండి. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరడానికి మీకు సిగ్గులేదా' అన్న తన పాత డైలాగులు బ్యాంక్ గ్రౌండ్‌లో రింగురింగులుగా తిరిగి గుర్తుకు వచ్చే తీరాలి. అది వేరే ముచ్చట.

సంతోషం. మరి అదే నిజమైతే రేపు ఉదయమే మీ ఇంటికొచ్చి గులాబీ కండువా కప్పి, భవన్‌కు తీసుకువెళాతనని పాడి కౌశిక్‌రెడ్డి అనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొంటెతనం ప్రదర్శించారు. అందులో తప్పేమిటి? తానెలాగూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని గాంధీగారే సత్యం చెప్పారు. విపక్ష పార్టీ కోటాలోనే తనకు పీఏసీ చైర్మన్ ఇచ్చినందున..

తన పాతివ్రత్యం నిరూపించుకునేందుకు, సదరు సత్యం 'గాంధీ' గారు పాడి కౌశిక్ వేసే గులాబీ కండువా కప్పేసుకుని, అటుంచి అటే బీఆర్ఎస్ భవన్‌కు వెళితే తప్పేమిటన్నది బుద్ధిజీవుల ప్రశ్న. మరి నిజమే కదా?!

అందుకు భిన్నంగా తనకు తన పార్టీ కండువానే కప్పుతానన్న కౌశిక్‌రెడ్డి ఇంటిపై, అనుచరులతో కలసి గాంధీ దాడికి దిగడం దుర్మార్గం. అద్దాలు ధ్వంసం చేయడం దారుణం. ఆ సందర్భంలో అహింసామూర్తి గాంధీ గారి పేరు పెట్టుకున్న అరికపూడి గాంధీ.. కౌశిక్ అనే ఎమ్మెల్యేపై వాడిన బూతుల బజారు భాష రోత. ఎమ్మెల్యే హోదాకే తగని మచ్చ. పోనీ తర్వాత రియాక్టయిన కౌశిక్‌రెడ్డైమైనా సంసారభాష మాట్లాడారా అంటే అదీ లేదు. దొందూ దొందే!

ఇంతజరుగుతున్నా పోలీసులు చోద్యం చూడటమే ఆశ్చర్యం.

అసలు తాను మహాత్మా'గాంధీ' ఇంటికి వెళ్లి ఆయన మెడలో గులాబీ కండువా కప్పుతానని చెప్పిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు, అదే కౌశిక్‌రెడ్డికి ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే గాంధీని కూడా, ముందస్తుగా ఎందుకు హౌస్ అరెస్టు చేయలేదు? అసలు వీటిని ముందుగా పసిగట్టాల్సిన నిఘా దళాలు ఎందుకు నిద్ర పోయాయి? ఈ ఆలోచనకు ఐపిఎస్ అవసరం లేదు. సుదీర్ఘకాలం సర్వీసులో ఉండే సాధారణ ఏఎస్ఐకూ తెలుసు. కానీ ఆ తెలివి ఐపిఎస్‌లకు లేకపోవడమే వింత. అందుకే సదరు గాంధీ, దర్జాగా అనుచరులతో కలసి కౌశిక్ ఇంటికి దాడికి వెళ్లగలిగారు.

సరే.. మహాత్మా'గాంధీ'గారు, కౌశిక్‌రెడ్డిని తిట్టాల్సిన తిట్లన్నీ తిట్టిన తర్వాత.. ఆయన అనుచరులు కౌశిక్ ఇంట్లో సృష్టించాల్సినంత విధ్వంసం సృష్టించిన తర్వాత.. పాత సినిమాల మాదిరిగా చివరలో వచ్చిన పోలీసులు, గాంధీని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి తీసుకువెళ్లారు. బట్ నో యూజ్.

అప్పటికే ప్రభుత్వ ప్రతిష్ఠకు, ప్రజాస్వామానికి జరగాల్సిన డామేజీ జరిగిపోయింది. "కాంగ్రెస్ జమానాలో పాలన ఇంతే ఉంటుంది.. అసలు ప్రభుత్వం ఉందా?..సీఎంకు లా అండ్ ఆర్డర్‌పై పట్టు లేదు.. పోలీసు వ్యవస్థ విఫలమయింది" అనే కొత్త ఘనకీర్తికి, మహాత్మా'గాంధీ' దాడి ఘటన కారణమయింది.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీ చేసింది దాదాగిరేనన్నది నిస్సందేహం. ఇందులో పోలీసు, రేవంత్ ప్రభుత్వం జమిలిగా విఫలమైందన్నది నిఖార్సయిన నిజం. ఆ ఘటనలో విఫలమైన అక్కడి పోలీసులపై నిస్సందేహంగా చర్య తీసుకోవలసిందే. ఈ ఘటనను ముందుగా ఊహించని నిఘా వైఫల్యమూ విమర్శలకు అర్హమైనవే.

అయితే దానిని శాంతిభద్రతల కోణంలో చూడాలే తప్ప, దానికి మళ్లీ ఆంధ్రా సెంటి'మంట' రగిల్చడం అవివేకం. అరాజకీయం! బాధితుడు కౌశిక్‌రెడ్డి తనపై జరిగిన దాడిని, యావత్ తెలంగాణ సమాజంపై జరిగిన దాడిగా 'డైవర్షన్ పాలిటిక్స్' చేయడం విడ్డూరం. ఒక సక్సెస్‌ఫుల్ సినిమా స్టోరీ ఒక్కసారికే హిట్టవుతుంది. మళ్లీ అలాంటి ఫార్ములాలు రెండోసారి పనిచేయవు. తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా ఇంకా తెలంగాణ కార్డును ప్రయోగిస్తే ఎలా? కౌశిక్‌రెడ్డి కూడా అదే చేస్తున్నట్లుంది కనిపిస్తోంది.

బహుశా.. తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు దాటుతున్నా, ఇంకా తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉందన్న ఆశతో కౌశిక్‌రెడ్డి, సెంటిమంటను రగిలించే ప్రయత్నం చేసి ఉండవచ్చు. ఇప్పుడు కృష్ణాజిల్లా నుంచి వచ్చిన ఆంధ్రోడయిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని మళ్లీ కృష్ణాజిల్లాకు పంపిస్తామని, ఇది బతకడానికి వచ్చిన నీ అయ్య జాగీరా అన్న కౌశిక్‌రెడ్డి ప్రశ్నలు.. ఆయన వ్యక్తిగతమైనవా? పార్టీ అధికార గళమా? అన్నది తేల్చాల్సిన బాధ్యత.. అమెరికాలో ఉన్నా కూడా చిత్తశుద్ధితో ట్వీట్లు చేస్తున్న కేటీఆర్‌దే.

ఒకవేళ కౌశిక్‌రెడ్డి తన పార్టీ అధినేత కేసీఆర్ అనుమతి తీసుకునే ఆ ప్రకటన చేసి ఉంటే.. పార్టీగా బీఆర్ఎస్ తెలంగాణ సమాజం సంధించే అనేక ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలిందే. ఎందుకంటే.. ఇప్పుడు ఏ కృష్ణా జిల్లా నుంచి వచ్చిన ఆంధ్రోడని ఎమ్మెల్యే గాంధీని తిట్టిపోశారే.. ఆ మహాత్మా గాంధీకి పిలిచి రెండుసార్లు టికెట్లు ఎట్ల ఇచ్చారు? ఆయన పైరవీ చేసిన కులానికి స్థలం ఎలా కేటాయించారు? అదే కృష్ణాజిల్లాకు చెందిన మెగా కంపెనీకి తెలంగాణలో వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ఎలా ధారాదత్తం చేశారన్నది ఒక ప్రశ్న.



అదే కృష్ణా జిల్లాకు చెందిన మెగా కృష్ణారెడ్డి కంపెనీ నుంచి వందల కోట్ల రూపాయలు ఎలక్టోరల్ బాండ్స్ ఎట్ల తీసుకున్నారన్నది మరో ప్రశ్న. మెగా కంపెనీకి తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు కట్టబెట్టినందుకే కదా.. ఆ కంపెనీ అన్ని వేల కోట్ల రూకలు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో చదివించుకుంది? లేకపోతే బీఆర్ఎస్ ఏమైనా శంకరమఠమని అన్ని వేల కోట్లు సమర్పించుకుందా ఏంటి? ఇది క్విడ్ ప్రో కో కాదా? అన్నది అప్పట్లో వినిపించిన ఆరోపణ. అన్నట్లు అప్పట్లో షర్మిలక్క కూడా ఇదే ఆరోపణలతో కదా కేంద్రహోంశాఖకు మెగాపై ఫిర్యాదు చేసింది?

సారు జమానాలో నవయుగ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన పీఎల్ఆర్ వంటి ఆంధ్రా కంపెనీలకు, ఇంకా కడప పెద్దరెడ్ల కంపెనీలకు తెలంగాణలో వేల కోట్ల కాంట్రాక్టులు ఎట్ల కట్టబెట్టారు? కార్పొరేషన్ ఎన్నికల్లో ఆంధ్రోళ్లకు కార్పొరేటర్ టికెట్లు ఎందుకిచ్చారు? అసలు తెలంగాణవాది ఆంధ్రాలో పార్టీకి అధ్యక్షుడిని ఎట్ల నియమించారు? ఆంధ్రా సర్కారు నుంచి తన సొంత మీడియాకు యాడ్స్ ఎట్ల తీసుకున్నారు? ఆంధ్రా సీఎం జగన్ సాక్షి మీడియాకు తెలంగాణలో యాడ్లు ఎట్ల ఇచ్చారు? మహారాష్ట్ర వ్యక్తిని సీఎంఓలో ఎలా నియమించారు? ఢిల్లీలో పరాయి రాష్ట్రం వాడిని ఎలా నియమించారు? ఇలాంటి ప్రశ్నలకు కౌశిక్‌రెడ్డి జవాబు ఇస్తారా? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇస్తారా? ప్రెసిడెంట్ కేసీఆర్ ఇస్తారా? చూడాలి.

అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటి, ముచ్చటగా మూడు ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణ వాదం.. జై తెలంగాణ నినాదాలు వర్కటవుతాయనుకోవడం అత్యాశ. ఎందుకంటే ఇప్పుడు పాలనంతా తెలంగాణవారిదే. అందులో మిగిలిన ప్రాంతాలకు భాగస్వామ్యం లేదు. సరే పాలకులు ఎవరైనా, మెగా కంపెనీ కాంట్రాక్టర్ల కత్తికి ఎదురుండదనుకోండి. అదొక ఆర్ట్ ఆఫ్ లివింగ్. అది వేరే విషయం. పైగా రెడ్ల రాజ్యం కూడాను. మరి ఇంకెక్కడి తెలంగాణ వాదం?

అయినా తెలంగాణ జాతిపిత అధికారంలో ఉన్నప్పుడే.. పార్టీలోని 'తెలంగాణ' పేరును గొంతునులిమిన కేసీఆర్ సారు పార్టీకి, అసలు తెలంగాణ పేరెత్తే నైతిక అర్హత ఉందా అన్నది కాంగ్రెస్ సంధిస్తున్న లాజికల్ క్వశ్చన్. మొన్నామధ్య నెలల తరబడి తీహార్ జైల్లో ఉన్న కవితక్క.. కోర్టుకు హాజరైన సందర్భంలో, జై తెలంగాణ అంటూ పిడికిలి బిగించడాన్ని, కాంగ్రెస్ సోషల్‌మీడియా దళాలు తెగ ర్యాగింగ్ చేయడాన్ని మర్చిపోకూడదు.

"తెలంగాణ వచ్చి పదేళ్లయిందమ్మా. ఇంకా మీ స్వార్థం కోసం తెలంగాణ కార్డును ఎందుకు వాడుతున్నారు? అసలు మీ కుటుంబం కోసమే తెలంగాణ వచ్చినట్లుంది. మాకెవరికీ ఉద్యోగాలు రాలే. ఉద్యోగాలన్నీ మీ ఖాందాన్‌కే. ఇప్పుడు మేమంతా సుకూన్‌గా ఉన్నాం. అయినా మీరేదో సొతంత్రంలో పాల్గొన్నట్లు జై తెలంగాణ అని పిడికిలి బిగిస్తే, మన తెలంగాణ సమాజమేమీ మళ్లీ మోసపోదు. మీరు జైలుకెళ్లింది సారా కేసులో అని గుర్తిస్తే మంచిది. అక్కడ జై తెలంగాణ అని పిడికిలి బిగించి మన రాష్ట్రం ఇజ్జత్ తీయవద్దం'టూ సోషల్‌మీడియాలో సెటైర్ల వర్షం కురిసిన విషయం తెలిసిందే.

అన్నట్లు.. కౌశిక్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీపై చేసిన కామెంట్లకు.. గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, తలసాని శ్రీనివాస యాదవ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, సుధీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి. ఎందుకంటే వీరంతా కౌశిక్‌రెడ్డి చెప్పిన ఆ ఆంధ్రోళ్ల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలే కాబట్టి!

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖

## బీఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సేవలు భేష్

- వెయ్యి మందికి నిత్యావసరాలు
- సేవలను ప్రశంసించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రామయ్య



**విజయవాడ, మహానాడు:**
బీఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారి సేవలను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అభినందించారు. విజయవాడలోని ఎన్జీఓ హోంలో 1000 మంది వరద బాధితులకు వారందించిన నిత్యావసర సరుకులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడారు. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం హర్షణీయమన్నారు.

ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే చంద్రబాబు పిలుపునకు స్పందించి తమ వంతుగా సహాయం అందించడం అభినందనీయమని కొనియాడారు. కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పెద్ద పరిశ్రమలు ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలబడాలని కోరారు. హఠాత్తుగా వచ్చిన వరదల దాటికి ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయని.. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని.. రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి ఉండటం వలనే బుడమేరు ఎంత ధీటుగా పొంగిందో.. అంతే ధీటుగా బాధితులను చంద్రబాబు ప్రభుత్వం ఆదుకుందన్నారు.

## విద్యుత్ కొనుగోలుకు బిడ్లు వేయకుండా నిలిపివేసిన పవర్ ఎక్స్ఛేంజీలు

**మొదటిపేజీ తరువాయి..**

(పీజీసీఐఎల్)తో విద్యుత్ సరఫరాకు కారిడార్ బుక్ చేసుకుంది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుంది. అవసరం లేకున్నా.. గత ప్రభుత్వం కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుంది. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా.. అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు అడ్వాన్స్ కారిడార్ బుక్ చేసింది. ఛత్తీస్ గఢ్ విద్యుత్ లభించే అవకాశం లేదని, ఈ కారిడార్ ను అర్ధాంతరంగా రద్దు చేసుకుంది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది.

వాడినా వాడకున్నా.. పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని పీజీసీఐఎల్, తెలంగాణ డిస్కంలకు నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవటంతో ఈ సమస్య తలెత్తింది.

## ఇది రేవంత్ రెడ్డి చేయించిన దాడే

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ గుండాలు దాడి చేయటాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ గుండాలు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటన్నారు.

రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు.

కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డి ని గృహ నిర్భంధంలో ఉంచిన పోలీసులు...అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ప్లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు.

పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చూస్తుంటే జాలేస్తోందన్నారు.

అక్రమ కేసులు, దాడులతో బెదిరించాలని ప్రయత్నిస్తే అంతకన్నా మూరత్వం మరొకటి ఉండదన్నారు. ఇందిరమ్మ పాలన, ప్రజా పాలన అంటే ప్రతిపక్ష ఎమ్మెల్యేపై ప్రభుత్వమే దాడి చేయించటమా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రశ్నిస్తే చాలు ప్రభుత్వం దాడులకు తెగబడుతోందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను కచ్చితంగా రాసి పెట్టుకుంటామని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ఇంతకు మించి ప్రతిఘటన తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

- ఏపీసీసీ చీఫ్ షర్మిలా డిమాండ్





**కాకినాడ, మహానాడు:**
పెద్దాపురం మండలం, కంద్రుకోట గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమన్నారంటే.. ఎకరాకు 10 వేలు కాదు.. 25 వేల రూపాయలు పరిహారం తక్షణం ఇవ్వాలి. ఏలేరు ఆధునీకరణపై వైఎస్ఆర్ కున్న చిత్తశుద్ధి బాబు, జగన్ లకు లేదు. ఏలేరు రైతులను నిండా ముంచింది. వేల ఎకరాలు నీట మునిగాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలే.. ఏలేరు మరమ్మతుల మీద ఎవరు దృష్టి పెట్టలేదు. రైతులు దారుణంగా నష్టపోయారు. ఒక్కో రైతు ఇప్పటి వరకు 30 వేల వరకు పెట్టుబడి నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి మొత్తం వరదపాలు అయింది. ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

వైఎస్ఆర్ హయాంలో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టారు. 135 కోట్లు కూడా విడుదల చేసి పనులు కూడా మొదలు పెట్టారు. వైఎస్ఆర్ చనిపోయాక ఏలేరు ఆధునీకరణ పై ఎవరు దృష్టి పెట్టలేదు. ఇప్పుడు బాబు జగన్ తప్పిదమే అంటే... జగన్ బాబు తప్పిదం అంటున్నారు. బాబు హయాంలో ఆధునీకరణ పనులు ఎందుకు చేయలేదు? గత 10 ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణ పై ఇద్దరికీ పట్టింపు లేదు. జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికి వదిలేశారు. తట్టెడు మట్టి కూడా తీయలేదు. డ్యాం లు కొట్టుకు పోతున్నా జగన్ కి పట్టింపు లేదు. నిర్లక్ష్యం ఫలితం రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాలు నష్టం.

చంద్రబాబు ఎకరాకు 10 వేల పరిహారం ఇస్తామన్నారు. ఇది ఏ మూలకు చాలుతుందో చెప్పాలి. కనీసం ఎకరాకు 25 వేల పరిహారం ప్రకటన చేయాలి. జగన్ హయాంలో ఎకరాకు 4 వేల పరిహారం అని మోసం చేశారు. జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చేయొద్దు. ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో జరిగిన నష్టంపై వెంటనే పరిహారం ఇవ్వండి. ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రం అంటే చిన్నచూపు. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. ఎవరైనా రైతుల మీద పర్యటనకు రావాలి. కష్టాలు చూడాలి. రైతుల పక్షాన నిలబడాలి.

## శవరాజకీయాలతో నోరు పారేసుకుంటే ఊరుకోం

- వైసీపీ క్రిమినల్స్... ఖబడ్దార్!
- 'స్క్రిప్టు'లొద్దు... స్వతహగా మాట్లాడు జగన్
- జగన్‌కు జనంపై కాదు...శవరాజకీయాలపై ప్రేమ
- శవాలు దొరకలేదంటే జనాలను చంపేసి శవరాజకీయాలు చేస్తారు
- అందుకే నందిగం సురేష్‌తో కలిసి ప్రకాశం బ్యారేజ్ ధ్వంసానికి కుట్ర
- లక్షల మంది ప్రజల ప్రాణాలు తీసి.. ఆ బురదను ప్రభుత్వంపై జల్లాలనుకున్నారు
- వరద బాధితుల సాయానికి మనసురాని జగన్ జైళ్ళకు, శవాల దగ్గరకు పరుగెట్టడం సిగ్గుచేటు
- మీడియా సమావేశలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**మంగళగిరి, మహానాడు:**
శవరాజకీయాలు చేసే వైసీపీ నేతలు నోటికి వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని.. ఖబడ్దార్ అంటూ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ జగన్ మోహన్ రెడ్డిని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో జనం ఈడ్చి కొట్టి 11 సీట్లకు వైసీపీని పరిమితం చేసినా జగన్ కు బుద్ధి రాలేదని విమర్శించారు. ఈ మేరకు ఆమె టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆమె ఏమన్నారంటే... వరద బాధితుల పరామర్శకు మనసురాని జగన్ రెడ్డి జైళ్లకు, శవాల దగ్గరకు పరుగులు పెడతాడు. ప్రజలు కష్టాల్లో ఉంటే తూతూ మంత్రంగా పరామర్శకు వచ్చి ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్టు చదివి బెంగళూరుకు తుర్రుమన్న జగన్ రెడ్డికి రాజకీయ పార్టీ అవసరమా? అనేకమందిని హత్యలు చేసి, ఈవీఎంలను సైతం పగలగొట్టి జైల్లో ఉన్న పిన్నెల్లిని, అమరావతిలో సీసీ రోడ్లు తవ్వేసి, కంకర అమ్ముకుని, అరిటిచెట్లు నరికేసి నిందితుడు, దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంను ధ్వంసం చేసిన దుష్టుడు నందిగం సురేష్ లాంటి వ్యక్తులను జగన్ రెడ్డి పరామర్శించడం దేనికి సంకేతం?

సామాన్య ఫోటోగ్రాఫర్ అయిన నందిగం సురేష్ కు ఐదేళ్లలో వందల కోట్లు ఎలా వచ్చాయి? గత ఐదేళ్లలో ఏ బోట్లలో అయితే ఇసుకను దోచుకున్నారో ఆ బోట్లతోనే బ్యారేజ్ ను ఢీకొట్టేలా కుట్ర



పన్నారు. లంక గ్రామాలను ముంచేసి వేల మంది ప్రజల ప్రాణాలు తీసి, శవరాజకీయం చేయాలనుకున్నారు. చెత్త ఆలోచనలతోనే జగన్ నందిగం సురేష్ తో ములాఖత్ అయ్యారు.

బాలికను లైంగిక వేధింపులతో హింస పెట్టి ఫోక్సో కేసులో అరెస్ట్ అయిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ను జగన్ రెడ్డి పరామర్శించాలనుకుంటున్నారు. క్రిమినల్స్ పరామర్శించడం.. ఇష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్లలో మాట్లాడి బెంగళూరు వెళ్ళి పడుకునే జగన్ కు రాజకీయం అవసరమా? టీడీపీ కార్యాలయంపైకి దాడిని ప్రోత్సహించిన అలాంటి క్రిమినల్స్ కు పదవులకు ఇచ్చిన జగన్ రెడ్డిని ఏమనాలి? 164 సీట్లతో కూటమి గెలిస్తే.. ఆ గెలుపును జీర్ణించుకోలేక ఢిల్లీకి వెళ్ళి ధర్నాచేశారు. 36 మందిని చంపారంటూ ఆరోపణలు చేశారు. సాక్ష్యాలు ఇవ్వమని హోంమంత్రి, చంద్రబాబు, లోకేష్ లు డిమాండ్ చేస్తే.. బెంగళూరుకు పారిపోయారు. 2019 నుండి 2024 వరకు బుడమేరు ఆక్రమణకు గురవ్వడం వల్ల వరద పోటెత్తింది. ఈ వరదల నుండి ప్రజలను కాపాడాలని మేం ప్రయత్నిస్తుంటే.. మరోవైపు ఇసుక బోట్లను విడిచిపెట్టి బ్యారేజ్ ను కూల్చాలని చూశారు... ప్రజల ప్రాణాలు తీయాలనుకున్నారు. చేస్తే శవరాజకీయం.. శవాలు దొరక్కుంటే జనాలను చంపేసి శవరాజకీయం చేయడమే జగన్ రెడ్డికి తెలిసింది.

బోట్లకు ఉన్నవన్నీ వైసీపీ రంగులే... దేశంలో క్రిమినల్స్ అందరూ ఒక సంఘంగా ఏర్పడి దానికి అధినాయకుడిగా జగన్ రెడ్డిని ఎన్నుకుని వైసీపీ పార్టీ పెట్టారు. గత ఐదేళ్ళు ఈ క్రిమినల్స్ అందరూ చేయని దందాలు, చేయని అకృత్యాలు లేవు. మర్డర్లు, లైంగిక వేధింపులతో పాటు అనేక అకృత్యాలకు తెగబడ్డారు. ఇలా దందాలు చేసే వందల కోట్ల ఆస్తులను నందిగం సురేష్ కూడబెట్టారు. లెక్కలేనన్ని కార్లు, హైదరాబాద్ పరిసరాల్లో అనేక చోట్ల భూములను కొన్నారు. ఎంపీగా ప్రజలకు ఏం చేశారని నందిగం సురేష్ పై బయోపిక్ తీస్తున్నారో అర్థం కావడంలేదు. ఎక్కడైనా ఒక క్రిమినల్ దొరికాడంటే వాడిని వెనక బ్యాక్ గ్రౌండ్ వైసీపీనే ఉంటుంది. ఇలాంటి వాళ్ల పరామర్శలకు వచ్చిన జగన్ రెడ్డి చంద్రబాబు గురించి మాట్లాడానికి సిగ్గుండాలి.

చంద్రబాబు మీద రాళ్ళదాడి చేయడమే కాకుండా తిరిగి ఆయనపైనే అక్రమంగా 307 కేసు పెట్టారు. పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ పై ఎన్నో అక్రమ కేసులు పెట్టారు. ఇలాంటి మీకు అసలు కేసుల గురుంచి మాట్లాడే అర్హత లేదు. జగన్ రెడ్డిపై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇన్ని క్రిమినల్ కేసులు పెట్టుకుని.. రైతుల కోసం, యువత కోసం, రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అహర్నిశలు పనిచేస్తున్న చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతావా? అసలు చంద్రబాబు ను అనడానికి నీకు ఉన్న అర్హత ఏంటి జగన్ రెడ్డి? నీది శవరాజకీయం అని నీ చెల్లే అంటుంది.. ముందు వెళ్ళి ఆమెకు సమాధానం చెప్పు. మీ క్రిమినల్ చర్యలన్నింటిపై చట్టబద్ధంగానే చర్యలు ఉంటాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.



## సాధారణ విపత్తులా ఈ విపత్తును చూడకండి

**మొదటి పేజీ తరువాయి..**

పనిచేశారు. ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకు విజయవాడలోనే ఉండి పనిచేశాం.

కలెక్టర్ కార్యాలయాన్ని సచివాలయంలా చేసుకుని పనిచేశాం. సమస్త యంత్రాంగాన్ని రంగంలోకి దించి ప్రజలకు నమ్మకం కల్పించాం. అప్పటికప్పుడు డ్రోన్లు తెప్పించి ఆహారం సరఫరా చేశాం. సహాయక చర్యల కోసం కేంద్ర సాయం తీసుకున్నాం...సర్వశక్తులూ వడ్డాం. ఫైరింజన్లు పెట్టి రోడ్లు, ఇళ్లు క్లీన్ చేశాం. ముఖ్యమంత్రి నుంచి చిన్న ఉద్యోగి వరకు క్షేత్ర స్థాయిలో ఉండి వరద సహాయక చర్యలను యుద్ధంలా చేపట్టాం.

పెద్ద ఎత్తున పంటనష్టం జరిగింది. నష్టపోయిన కౌలురైతులకు సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉంది. రోడ్లు, ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగింది. సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న వరద బాధితులకు, రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకోలేరు. అందుకే సాధారణ విపత్తులా దీన్ని చూడవద్దు అని కోరుతున్నా" అని సీఎం కేంద్ర బృందానికి వివరించారు.

### బాధితుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం కనిపించింది

అనంతరం కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం వరద ప్రాంతాల్లో తమ బృందం జరిపిన పర్యటనకు సంబంధించి తమ అనుభవాలను ముఖ్యమంత్రికి వివరించారు. "ఇంత స్థాయి వరదలు, బాధలు అనంతరం కూడా ప్రజలు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఉన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి సాంత్వన చేకూర్చాయి. ఇంత కష్టంలోను ప్రజల్లో ఎక్కడా ప్రభుత్వం పట్ల అసంతృప్తి, ఆగ్రహం కనిపించలేదు. తమకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది, సాయం చేస్తుంది అనే నమ్మకం వారిలో ఉంది.

డ్రోన్ల వంటి వాటి ద్వారా ప్రభుత్వ సహాకయ చర్యలు ఎంతో వినూత్నంగా సాగాయి. భారీగా పంట నష్టం జరిగింది, మౌలిక సదుపాయాల పరంగా తీవ్రం నష్టం జరిగిందని మాకు క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా తెలిసింది. బుడమేరు వరదల పై ప్రజలు తమ బాధలు చెప్పుకున్నారు. దాదాపు 60 ఏళ్ల తరువాత ఇలాంటి వరదలు వచ్చాయని ప్రజలు మాతో చెప్పారు.

ఈ సమస్య నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు" అని కేంద్ర బృందం ఈ సమావేశంలో సీఎం కు తమ అనుభవాలు తెలిపింది. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తగు సాయం అందేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని కేంద్ర బృంద అధికారులు తెలిపారు.



## రంగంలోకి అబ్బులు టీం

- కత్తిరించే ప్రక్రియ పరిశీలన
- ఇప్పటివరకు 70 శాతం పూర్తి
- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



**విజయవాడ, మహానాడు:**
ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లు తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. బోట్లను వెలికితీసే పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డైవింగ్ టీమ్ నది లోపలికెళ్లి నిరంతరాయంగా బోటును కోస్తోందని, బోట్ల దృఢంగా ఉండటం వల్ల కోత ఆలస్యమవుతోందని చెప్పారు. ఇప్పటివరకు ఒక బోటును 70 శాతం మేర కోసేశారని మరో 10 మీటర్ల వరకు బోటును కోయాల్సి ఉందని తెలిపారు. బోటు రెండు భాగాలయ్యాక బయటకు తరలింపు ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. నది లోపల 12 అడుగుల లోతుకు సిబ్బంది వెళ్లి బోట్లను రెండుగా కోస్తున్నారన్నారు. బోట్లకు అడ్డుగా భారీ ఇనుప గడ్డర్లు ఉండటంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. కచ్చులూరులో గోదాట్లో మునిగిన బోటును తొలగించిన అబ్బులును రప్పిస్తున్నామని తెలిపారు.

వరద సమయంలో ఢీ కొన్న బోట్లను బయటకు తీసే కార్యక్రమంలో ఏదో ఒక అంతరాయం ఏర్పడుతోంది. ఆ బోటు ఒక్కొక్కటీ 40 టన్నుల బరువు ఉంది. దానికి సరిపడా యంత్రాలు తీసుకొచ్చినా కూడా, బోట్లు ఒకదానికి ఒకటి లింక్ చేసి ఉన్నాయి. దీని వలన స్కూబా డైవర్స్?ని తీసుకొచ్చి బోట్లను రెండుగా కట్ చేస్తున్నాం అని మంత్రి రామానాయుడు వివరించారు. కాగా, ప్రకాశం బ్యారేజీ వద్ద ఈ నెల 10వ తేదీన బోట్లు తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజున ఒక్కొక్కటి 50 టన్నుల చొప్పున మొత్తం 100 టన్నుల బరువు ఎత్తగలిగే రెండు బాహుబలి క్రేన్లను ఉపయోగించినా, భారీ బోటు కొంచెం కూడా కదల్లేదు. దీంతో ప్రయోజనం లేదని భావించిన అధికారులు, భారీ బోట్లను ముక్కలుగా కోసి బయటకు తరలించాలని నిర్ణయించారు. స్పెషల్ డైవింగ్ టీంలను రంగంలోకి దింపి పడవలను కోసి బయటకు తీసే ప్రక్రియ ప్రారంభించారు.

ఇటీవల వరదలకు 5 భారీ బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రెండు గేట్ల కౌంటర్ వెయిట్లు ధ్వంసం అయ్యాయి. 5 బోట్లలో ప్రస్తుతం 3 ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద ఉన్నాయి. ఒకటి ప్రవాహంలో కొట్టుకుపోగా మరొకటి నీటి అడుగు భాగానికి చేరినట్టు అంచనా వేస్తున్నారు. ఒక్కోటి 40 టన్నుల వరకు బరువు ఉండటంతో పాటు, 3 బోట్లు ఒకదానితో మరొకటి లింకు చేసి ఉండటంతో క్రేన్ల ద్వారా ఎత్తలేకపోయారు.

దీంతో వాటిని ముక్కలుగా కత్తిరించి తొలగించేందుకు స్కూబా డైవర్లు వచ్చారు. నీటిలో మునిగి బోటు కింది భాగంలో గ్యాస్ కట్టర్లతో కత్తిరిస్తున్నారు. మొత్తం కత్తిరిస్తే ముక్కలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుంది. ఈ బోట్లను తొలగించేందుకు, ధ్వంసమైన కౌంటర్ వెయిట్ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది.

జనం గుండె చప్పుడు
మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ||

# ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు





**విజయవాడ, మహానాడు:**
సీపీఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి(72) అకాల మృతి కమ్యునిస్టు ఉద్యమాలకు తీరని లోటు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాల్లో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తెలుగు దేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వామపక్ష పార్టీల్లో కీలకనేతగా పేరుతెచ్చుకున్న సీతారాం ఏచూరి మరణం వామపక్షపార్టీల ఉద్యమాలకు తీరని లోటు. తుదిశ్వాస వరకు తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకే అంకితం చేసిన సీతారాం ఏచూరి మరణానికి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు.



# బురద క్లీనింగ్‌కు ఫైరింజన్ల ఉపయోగం భేష్

- ఇది అద్భుతమైన ఆలోచన
- వరద ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ చర్యలు బాగున్నాయి
- కేంద్ర వైద్య బృందం సంతృప్తి
- వ్యాధులు ప్రబలకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- వైద్య ఆరోగ్యశాఖాధికారులతో ముగిసిన కేంద్ర బృందం భేటీ

**అమరావతి,మహానాడు:**
వరద ముంపు ప్రాంతాల్లో వీధులు, కాలనీలు, ఇళ్లలో వచ్చిపడ్డ బురదను శుభ్రం చేయడానికి ఫైరింజన్లు ఉపయోగించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం అద్భుతమని కేంద్ర వైద్య బృందం ప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం పంపిన వైద్య బృందం పర్యటిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో వివిధ వైద్య ఆరోగ్య విభాగాల్లో నిష్ణాతులైన ఆరు మంది ప్రత్యేక వైద్యుల బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది.

అక్కడ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న చర్యలు, హెల్త్ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు, ప్రజారోగ్య పరిరక్షణకు అవలంభిస్తున్న పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబుతో భేటీ అయింది.

ఈ సందర్భంగా కేంద్ర వైద్య బృందంలోని వైద్యులు తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలు, అవలంభిస్తున్నవిధానాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పింది. వదర ప్రభావిత ప్రాంతాల్లో బురదలో కూరుకు పోయిన ప్రాంతాలను ఫైరింజన్లు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయడం చూసి కేంద్ర బృందం ఆశ్చర్యపోయింది.

ఇది ఒక వినూత్నమైన అద్భుతమైన ఆలోచన అని రాష్ట్ర ప్రభుత్వాన్నిప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటు రోగాలు ప్రబలకుండా ప్రస్తుతం చేపడుతున్న పద్ధతకుకు అదనంగా మరికొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర వైద్య బృందం సూచించింది. ఈ బృందంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోలో సంస్థలో ఎంటమాలజీ విభాగ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ చంద్ర, మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్, డాక్ర్ స్మితా సింఘాల్, డాక్టర్ సత్యనారాయణన్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వరుణ్ వి.గైకీలున్నారు.

# రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి

- దగ్గరుండి దాడి చేయించిన పోలీసులను సస్పెండ్ చేయాలి
- లేకపోతే ఢిల్లీకి వెళ్ల రాహుల్ గాంధీ ఇంటి ముందు ముందు ధర్నా చేస్తాం
- పోలీసులకు టీఏలు, డీఏలు రిలీజ్ అవట్లేదు
- 12వ తేదీ వచ్చినా హోంగార్డులకు జీతాలు ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వం
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మీద జరిగిన దాడిపై సైబరాబాద్ జాయింట్ సీపీకి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్

**హైదరాబాద్,మహానాడు:**
కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసే దాకా, ఉసిగొలిపిన సీఐ, ఏసీపీని సస్పెండ్ చేసేదాకా ఇక్కడి సీపీ ఆఫీస్ నుండి కదిలేది లేదు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన గుండాలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. లా అండ్ ఆర్డర్ కాపాడాలంటే సీపీ, డీజీపీ ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలి. పోరాడి, దెబ్బలు తిని రాష్ట్రాన్ని సాధించుకున్నం. ఇలాంటి దాడులకు భయపడం. అధికారం శాశ్వతం కాదు పోలీస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాం.

పోలీసుల వైఫల్యం వల్లే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఇందుకు కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నార్సింగి పోలీస్ స్టేషన్లో రాచమర్యాదలు చేస్తున్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి న్యాయం జరగాలి, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడాలని కోరుతున్నాం. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతినొద్దు అని మేం కోరుకుంటున్నాం.

గతంలో తెలంగాణ పోలీసులు దేశానికి రోల్ మోడల్‌గా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పోలీసులను తమ పని తమను చేసుకోనివ్వడం లేదు. పోలీసులను వాళ్ల అక్రమాలకు, అరాచకాలకు, అక్రమ కేసులకు వాడుకుంటున్నారు.మేం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులకు 1వ తేదీన జీతాలు ఇస్తామన్నారు. సైబరాబాద్ పరిధిలో 12 వందల మంది హోంగార్డులు ఉన్నారు. 12వ తేదీ వచ్చినా హోంగార్డులకు జీతాలు ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వం.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం. పోలీసులకు టీఏలు, డీఏలు రిలీజ్ అవట్లేదు. కానిస్టేబుళ్లకు సరెండర్ లీవ్ డబ్బులు ఇవ్వట్లేదు. కాంట్రాక్టర్లకు వందల కోట్ల డబ్బులిస్తున్నారు.

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన గుండాలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. లేదంటే సీబీఐ విచారణ కోరుతాం, అవసరమైతే కోర్టుకు వెళ్తాం, కేంద్ర హోంశాఖ వద్దకు వెళ్తాం. నిజనిజాలు బయటకు రావాలి. రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో



కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఈ దాడి వెనుక పాత్రదారులెవరూ? సూత్రదారులెవరూ? సహకరించింది ఎవరో అన్నీ బయటకు రావాలి.

లా అండ్ ఆర్డర్ కాపాడాలంటే సీపీ, డీజీపీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేయండి. ఈ దాడిని ఆపలేక.. దగ్గరుండి దాడి చేయించిన పోలీసులను సస్పెండ్ చేయాలి. రాళ్లు, కత్తులు, కర్రలతో కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారు. రాష్ట్ర ప్రజలంతా గమనించారు, టీవీల్లో ప్రజలు చూస్తున్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పుడు ఇలాంటి ఘటన జరగలేదు.

సైబరాబాద్ పోలీసులంటే ఒక మంచి ఇమేజ్ ఉండే.. దాన్ని రేవంత్‌రెడ్డి మంటగలిపిండు. రేవంత్ నిన్ను హెచ్చరిస్తున్నా.. దాడి చేసిన గుండాలను అరెస్ట్ చెయ్.. వారికి సహకరించిన పోలీసులపై యాక్షన్ తీసుకో. లేకపోతే ఢిల్లీకి వెళ్లి రాహుల్ గాంధీ ఇంటి ముందు, ఏఐసీసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం. రాహుల్‌గాంధీ రాజ్యాంగం చేతులో పట్టుకొని తిరగడం కాదు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేలను ఎలా కొంటున్నరో దేశం మొత్తం తెలిసేలా చేస్తాం.

రాహుల్ గాంధీకి నిజాయితీ లేదు. ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని చెప్పాలని తెలీదా? చేర్చుకున్నా వారిని రాజీనామా చేయాలని చెప్పొద్దా? సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. ఖమ్మంలో వరద బాధితులకు సాయం చేసేందుకు వెళ్తే అక్కడ దాడి చేశారు. నల్గొండ జిల్లాలో మాపై దాడి చేశారు. కానీ, ఇప్పటి వరకు ఆ గూండాలపై చర్యలు తీసుకోలేదు.

కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన గుండాలకు నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో రాచ మర్యాదలు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు మేము ప్రతి దాడులు చేయడం లేదు. పోరాడి, దెబ్బలు తిని రాష్ట్రాన్ని సాధించుకున్నం ఇలాంటి దాడులకు భయపడం. గుండాలు, సహకరించిన పోలీసులపై చర్యలు తీసుకునేదాకా వదిలి పెట్టం.

2014లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జానారెడ్డిని ఆరోజు పీఏసీ చైర్మన్గా పేరు ఇవ్వాలని నేను కోరాను. నారాయణఖేడ్ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేరు ఇస్తే మేము పీఏసీ చైర్మన్ గా అపాయింట్ చేసాం. వారు చనిపోతే పాలేరు ఎమ్మెల్యే రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి పేరు ఇస్తే వారిని కూడా పీఏసీగా నామినేట్ చేసాం. తర్వాత గీతా రెడ్డి పేరు ఇస్తే వారిని పీఏసీ చైర్మన్‌గా అపాయింట్ చేసాం.

2018లో కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా లేకపోవడం వల్ల ప్రతిపక్ష హోదా ఉన్న ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌కి పీఏసీ చైర్మన్ ఇచ్చాము. ప్రతిపక్ష నాయకుడు ఉన్న కేసీఆర్‌ని పిఏసి చైర్మన్ ఎంపిక గురించి అడగకుండా, ఎన్నికలేకుండా అపాయింట్ చేయడం దుర్మార్గం.

పార్లమెంట్ సి వేణుగోపాల్‌ని పిఏసి చైర్మన్‌గా ఎన్నుకున్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడు మన రాహుల్ గాంధీని అడిగి చేయలేదా? అదే పద్ధతిలో ఇక్కడ కూడా ప్రధాన ప్రతిపక్ష నాయకుని అడగాలి కదా? రూల్ 250 ప్రకారంగా ఒక్క సభ్యుని కంటే ఎక్కువ నామినేషన్ వస్తే ఎన్నిక నిర్వహించాలి. నేను కూడా పిఏసి చైర్మన్ కు నామినేషన్ దాఖలు చేశాను. ఎన్నిక లేకుండా తిరస్కరించే అధికారం లేదు.

రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మా నామినేషన్ రాత్రికి రాతి మార్చి పార్టీ మారిన ఎమ్మెల్యేకు పిఏసి చైర్మన్ పదవి ఇచ్చారు. నిలదీసిన మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేశారు. అధికారం శాశ్వతం కాదు. పోలీస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాం.



# ఏపీకి మరో ముప్పు?

**విశాఖ,మహానాడు:**
వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటింది. ఏపీ, ఒడిశాలపై దీని ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలను హెచ్చరించింది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో రాబోయే 24 గంటల్లో అతి భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట చంద్రబాబును కలిసిన కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి
- మర్యాద పూర్వకంగానే కలయిక
- నాలుగోసారీ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడిని అభినందించిన మంత్రి

**విజయవాడ,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆయన సతీమణి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి చంద్రబాబు నాయుడుని కలిశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీ కేవలం మర్యాద పూర్వకంగానే



కలిసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించి నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉత్తమ్ దంపతులు అభినందించారు.

# 'మనుషుల్లో దేవుడు చంద్రన్న' పాట ఆవిష్కరణ!

**విజయవాడ, మహానాడు:**
విజయవాడ నగరంలో వరద సృష్టించిన విధ్వంసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నిరుపమాన సేవలు యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచాయి. చంద్రబాబు అవిరళ కృషి, అసమాన పట్టుదల చూసి ఒక స్ఫూర్తివంతమైన పాటను రచించానని గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు.

"మనుషుల్లో దేవుడు చంద్రన్న" అన్న ఈ పాటను నిర్మాత కె.ఎస్.రామారావు ఆవిష్కరించారు. మాదాపూర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు దేశం పార్టీ రాజకీయ కార్యదర్శి, ఎన్టీఆర్ సెంటినరీ కమిటీ చైర్మన్ టి.డి జనార్దన్ మాట్లాడుతూ – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంత యోధుడు.. ప్రజల కోసం పనిచేసే నాయకుడు... విజయవాడ ప్రజల ఇక్కట్లను, కన్నీటి గాధలను స్వయంగా చూసి, వయసును కూడా మర్చిపోయి రాత్రి, పగలు సేవలు అందించారు. ఆ సేవలకు స్పందించిన గోపాలకృష్ణ రాసి, గానం చేసి, స్వర పరచిన ఈ పాట ఎంతో స్ఫూర్తిదాయకంగా వుంది అన్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ గుమ్మడి గోపాలకృష్ణ తయారు చేసిన ఈ పాట ఎంతో అర్థవతంగా, సహజంగా వుంది, చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఉండటం అదృష్టం. ఆయన సేవలతో విజయవాడ నగరం త్వరంగా తేరుకుంది అని చెప్పారు. గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు



నాయుడు అంటే నాకు ఎంతో అభిమానం, ఆయన అధికారంలోకి రావాలని ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్నో పాటలను గానం చేశాను.

ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ఆయన ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ చేస్తున్న సేవలు అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో "మనుషుల్లో దేవుడు " పాటను రూపొందించానని చెప్పారు.

# ప్రజలు ఆశించిన మార్పు కనపడాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో మార్పు మొదలయ్యింది
- పూర్తి ఫలితాలు సాధించాలన్న ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- కొంతమంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారం నిక్కచ్చిగా లేదు
- అలసత్వాన్ని సహించమన్న మంత్రి
- మెరుగైన పనితీరు కోసం రూపొందించిన 30 అంశాల ప్రణాళిక అమలుపై సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి

**అమరావతి,మహానాడు:**
గత నెల రోజులుగా సర్వ జన ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపర్చడానికి చేపట్టిన చర్యలతో మార్పు మొదలయ్యిందని, ఆశించిన మేరకు పూర్తి ఫలితాల్ని సాధించడానికి, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసాన్ని కలిగించడానికి ఈ ప్రయత్నాన్ని చిత్తశుద్ధితో కొనసాగించాల్సి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల మెరుగైన నిర్వహణ కోసం ఆగస్టు 13న విడుదల చేసిన 30 అంశాలతో కూడిన ప్రణాళిక అమలును గత నెల రోజులుగా అమలు చేసిన తీరును మంత్రి నేడు సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమీక్షలో 17 ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, డిఎంఇ డాక్టర్ నరసింహం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్లు ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వాసుపత్రుల నిర్వహణలో స్వాగతనీయమైన మార్పు మొదలయ్యిందని, ఈ ప్రయత్నాన్ని కొనసాగించాలని, ఆశించిన ఫలితాల్ని సాధించడంలో



ఎటువంటి అలసత్వాన్ని ప్రభుత్వం అంగీకరించదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

ప్రభుత్వాసుపత్రుల్లోని డాక్టర్లు, ఇతర సిబ్బంది కష్టించి పని చేస్తున్నా ప్రజల్లో పూర్తి స్థాయిలో విశ్వాసం కలగడంలేదని, ఈ లోటును వీలైనంత త్వరగా పూరించాలని మంత్రి సూచించారు. సమగ్ర మార్పుకోసం గత నెలలో ప్రకటించిన 30 అంశాల ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని మంత్రి కోరారు.

మంత్రిత్వ శాఖ రూపొందించిన 30 అంశాల ప్రణాళిక మేరకు ఆయా ఆసుపత్రుల్లో గత నెల రోజులుగా చేపట్టిన చర్యల్ని సూపరింటెండెంట్లు వివరించారు. తక్కువ సమయంలో ఓపీ సేవల్ని అందించడానికి అదనపు ఓపీ కౌంటర్ల నిర్వహణ, సాయంకాలం కూడా ఓపీ సేవల్ని అందించడం, రోగులు, సందర్శకుల సమాచారం కోసం సైనేజ్ బోర్డులు ఏర్పాటు, రక్త పరీక్ష మరియు ఇతర పరీక్షల ఫలితాల్ని సాయంత్రం 2-3 గంటల మధ్య అందించడం, ఆసుపత్రులకు వచ్చిన వారికి సహాయాన్ని అందించేందుకు ఫ్రంట్ డెస్క్‌ల ఏర్పాటు వంటి చర్యల్ని చేపట్టినట్లు సూపరింటెండెంట్లు మంత్రికి వివరించారు.

వీటితో పాటు వివిధ పరీక్షల కోసం వాడే పనిముట్లు, యంత్రాల లభ్యత గురించి ఆడిట్ చేయించినట్లు, ఆసుపత్రుల ప్రాంగణాల్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత నెల రోజులుగా చేపట్టిన చర్యలతో ఓపీ సేవలు అందుకున్న వారి సంఖ్య పెరిగినట్లు వారు తెలిపారు.

రోగులు, వారి సహాయకుల నుంచి ఫిర్యాదులు అందుకునేందుకు ప్రతి విభాగంలోనూ ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయడంతో పాటు వారి నుంచి సేవల లభ్యతపై అభిప్రాయాల్ని తెలుసుకున్నట్లు కూడా వారు వివరించారు. రోగులకు అందించే డైట్ నాణ్యతపై నిఘా పెంచడంతో మంచి ఫలితాలు వస్తున్నట్లు కూడా వారు వివరించారు.

30 అంశాల కార్యాచరణ ప్రణాళిక మేరకు మొదటి మూడు నెలల్లో చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి సత్ఫలితాలను సాధించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూపరింటెండెంట్లను కోరారు. నేటి సమీక్షా సమావేశంలో వారు వివరించిన ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్ధారించేందుకు ప్రత్యేక విజిలెన్స్ బృందాల్ని పంపిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రాధాన్యత దృష్ట్యా ప్రతి నెలా తాము సమీక్షిస్తామని కూడా మంత్రి చెప్పారు.

కొంత మంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ డ్యాష్ బోర్డులో పరిశీలించి నిర్ధారించుకున్నారు. ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 104 కొన్ని చోట్ల సరిగా పనిచేయడం లేదని అందిన సమాచారాన్ని, మంత్రి స్వయంగా ఆ నంబరుకు ఫోన్ చేసి నిర్ధారించుకుని , ఆ లోపాన్ని వెంటనే సరిదిద్దాలని మంత్రిత్వ శాఖ అధికారుల్ని మంత్రి ఆదేశించారు. కొంతమంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారం నిక్కచ్చిగా లేదని ఎత్తిచూపారు.

ఈ సమావేశంలో పలువురు సూపరింటెండెంట్లు ప్రతిపాదించిన వీల్ చైర్లు, స్ట్రెచర్లు, ఇతర పరికరాలు, సిబ్బంది అవసరాల్ని పరిశీలించి వాటి లభ్యత కోసం తగు చర్యల్ని చేపట్టాలని మంత్రిత్వ శాఖ అధికారుల్ని సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

రోగాల బారిన పడి ఎంతో ఆశతో, నమ్మకంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు పూర్తి సంతృప్త స్థాయిలో సేవల్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రుల నిర్వహణ జరగాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సూచించారు.

30 అంశాల ప్రణాళిక అమలును ప్రతి వారం సమీక్షించుకుని ప్రభుత్వం, ప్రజలు ఆశిస్తున్న మార్పు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మంజూరు చేయబడి ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖





## రేవంత్ రెడ్డికి ఢిల్లీ తెలుగు జర్నలిస్టుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, మహానాడు:**
ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డిని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకుగాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది.

జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు.

జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## అమరావతిలో భూ కేటాయింపుల
## పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం



**అమరావతి,మహానాడు:**
సీఆర్డీఏ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు భూ కేటాయింపుల అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం ఆరుగురు మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ, గనులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ సభ్యులుగా ఉంటారు.

కన్వీనర్గా పురపాలక శాఖ కార్యదర్శి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయా శాఖల కార్యదర్శులు ఉండనున్నారు.

గతంలో జరిగిన భూ కేటాయింపులపై సమీక్ష, కేటాయించిన భూమి వినియోగంపై అంచనా వేసి అవసరమైన మార్పులను మంత్రుల కమిటీ సూచించనుంది.

అభ్యర్థనల పరిశీలన, వివిధ రంగాలలోని ప్రపంచ స్థాయి సంస్థలను గుర్తించి అమరావతిలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుంది. వివిధ సంస్థల భూ కేటాయింపు పురోగతిని పర్యవేక్షించి ప్రభుత్వానికిమంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేయనుంది.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహనకు విస్తృత ప్రచారం చేయాలి
- వెబ్ సైట్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రభుత్వంపై వచ్చే నెగెటివ్ వార్తలపై ఆయా శాఖల ద్వారా వెంటనే వివరణ ఇవ్వాలి
- ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా సమాచారశాఖ పని చేయాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాలకు చెందిన సమాచారంపై డేటా బ్యాంకు ఏర్పాటు చేయాలి
- **సమాచార పౌరసంబంధాలు,గృహ నిర్మాణ శాఖ కొలుసు పార్థసారధి**



**అమరావతి,మహానాడు:**
ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా సమాచార పౌరసంబంధాల శాఖలో పనిచేసే అధికారులు,ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్నిఅలవర్చుకుని మరింత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో సమాచార శాఖమంత్రి క్షేత్రాధికారుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాచారశాఖ అంటే ప్రభుత్వానికి కళ్ళు,చెవులు,వంటిదని ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించుటలో ఈశాఖ ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా అందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని,

ముఖ్యంగా ప్రస్తుత ఆధునిక సాంకేతికతను అలవర్చుకుని, అధికారులు ఉద్యోగులు వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు అవసరమైతే ఆయా రంగాలకు చెందిన నిపుణులతో ఉద్యోగులకు తగిన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి పార్థసారధి సూచించారు.

అదే విధంగా ప్రస్తుతం సమాచారశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా, అభివృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని సకాలంలో ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని మంత్రి పార్థసారధి చెప్పారు. ప్రభుత్వ ప్రతిష్టను పెంపొందించే రీతిలో సమాచార శాఖ అధికారులు,సిబ్బంది పని చేయాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్ళి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి కృషి చేయాలన్నారు.

ప్రభుత్వంపై ఎక్కడైనా మీడియాలో గాని లేదా సోషల్ మీడియాలో గాని వ్యతిరేక వార్తలు వస్తే వెంటనే సంబంధిత జిల్లా లేదా రాష్ట్ర స్థాయి అధికారులను సంప్రదించి రిజాయిండర్ లేదా వివరణ ఇవ్వడం ద్వారా వాస్తవాలను తెలియజేయాలని మంత్రి పార్థసారధి సమాచారశాఖ అధికారులకు స్పష్టం చేశారు.



ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రత్యేక డేటా బ్యాంకును ఏర్పాటు చేసుకునేందుకు తగిన మెకానిజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకై ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని మంత్రి పార్థసారధి చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన విజయగాథలను మీడియాలో ప్రచురిత మయ్యేలా చూడాలని అన్నారు.

అనంతరం జర్నలిస్టుల ఆరోగ్య పథకం, అక్రిడిటేషన్ ఇతర అజెండా అంశాలపై చర్చించారు. వివిధ ఖాళీల భర్తీ, వాహనాలు సమకూర్చడం వంటి ఇతర వ్యవస్థాపరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని, దానిపై ముఖ్యమంత్రి తో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారధి చెప్పారు.



సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. అక్టోబరు 31 లోగా నూతన అక్రిడిటేషన్ విధానాన్ని రూపొందిస్తామని చెప్పారు. అదే విధంగా జర్నలిస్టుల ఆరోగ్య పథకంలో కూడా కొన్ని మార్పులు తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సమాచారశాఖ అధికారులు,సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలని, సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు, పథకాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక కథనాలు, విజయగాథలు మీడియాలో ప్రచురితమయ్యే విధంగా పనిచేయాలని చెప్పారు.

అనంతరం జిల్లాల వారీగా ఖాళీలు, సమకూర్చాల్సిన వాహనాలు ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో సమాచార సంయుక్త సంచాలకులు,ముఖ్య సమాచార ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, ఎడిలు, డిఐ పిఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు
## విరాళాల వెల్లువ

### సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించిన దాతలు

**అమరావతి,మహానాడు:**
అనూహ్య వరదలతో నిర్వాసితులైన బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. సచివాలయంలో గురువారం పలువురు దాతలు సీఎం చంద్రబాబు నాయుడును కలిసి వ్యక్తిగతంగా, సంస్థల ద్వారా తమ విరాళాలు అందజేశారు. దాతలను సీఎం చంద్రబాబు అభినందించారు.

**విరాళాలు అందించిన వారిలో....**

1. రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణ రెడ్డి రూ.5 కోట్లు
2. కె.ఈ.శ్యామ్ కుమార్ రూ.2 కోట్ల 30 లక్షలు(నియోజకవర్గ నేతలు, కార్యకర్తల భాగస్వామ్యం)
3. పెండ్యాల అచ్చుత రామయ్య రూ.2 కోట్లు(ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్)
4. విక్రం నారాయణ రావు కుటుంబ సభ్యులు రూ.1 కోటి 55 లక్షలు
5. ఎం. వెంకటరామరాజు, వసుధా ఫార్మా రూ.1 కోటి
6. మహేశ్వరరెడ్డి (ఏ.ఎమ్.ఆర్.గ్రూప్) రూ.1 కోటి
7. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు
8. వై.వి.రామారావు(క్రెడాయ్ ఏపీ) రూ.50 లక్షలు.
9. వెంకట్ అక్కినేని రూ.50 లక్షలు.
10. శివశక్తి ఆగ్రోటెక్ ఛైర్మన్ నందిగామ శ్రీనివాసరావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.50 లక్షలు
11. గణపతి సచ్చిదానంద ఆశ్రమం (మైసూరు) రూ.25 లక్షలు
12. కోనేరు విమలాదేవి రూ.25 లక్షలు
13. కోనేరు ప్రదీప్ రూ.25 లక్షలు
14. రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రూ.20 లక్షలు (ఆర్కే ఇన్ ఫ్రా కార్పొరేషన్)
15. సినీ హీరో జొన్నలగడ్డ సిద్ధార్థ రూ.15 లక్షలు
16. కృష్ణంరాజు సాగి, ఫ్రాంక్విన్ ఫార్ములేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.15 లక్షలు
17. ది కాంట్రాక్ట్ క్యారేజీ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.15 లక్షలు(మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ద్వారా సీఎంకు అందజేత)
18. తంబళ్లపల్లి ఇంఛార్జ్ జయచంద్రారెడ్డి రూ.15 లక్షలు(అన్నమయ్య జిల్లా పార్టీ నేతలు, కార్యకర్తల నుండి సేకరణ)
19. రావెళ్ల సతీష్ (సింహా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్) రూ.10 లక్షల 116
20. సినీ హీరో విశ్వక్ సేన్ రూ.10 లక్షలు
21. బొబ్బా గోపాలకృష్ణ, పువ్వాడ సుధాకర్ రావు, వాస్తవ్య ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ రూ.10 లక్షలు
22. వికాస్ పబ్లిక్ స్కూల్ రూ.5 లక్షలు
23. విశ్వం ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలు
24. లక్ష్మీ రష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
25. కోగంటి వెంకటరామయ్య రూ.5 లక్షలు
26. డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి రూ.5 లక్షలు
27. వాసిరెడ్డి సుగుణ కుమారి రూ.3 లక్షలు
28. దళవాయి వడ్డె సిమెంట్ పులన్న రూ.2 లక్షలు
29. ఎన్టీఆర్ కుటీరం ఆర్ శివాజీ రూ.1 లక్ష
30. కొండా భాస్కర్ రావు రూ.10 వేలు
31. కె.నిర్మల రూ.10 వేలు సీఎం చంద్రబాబుకు అందజేశారు.





















జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ||

## వరద ముంపు ప్రాంతాలు పరిశీలించిన
## ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

**ముమ్మిడివరం,మహానాడు:** లంక ఆఫ్ ఠానేలంక పంచాయతీ కునాలంక గ్రామంలో వరద పరిస్థితిని సమీక్షించి సహాయక చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ లంక గ్రామాలకు రీవిట్మెంట్ శాంక్షన్ తీసుకువచ్చి రక్షణ చర్యలు చేపడతామని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో లంక గ్రామాల్లో పర్యటించినప్పుడు పది రోజుల్లో రీవిట్ మెంట్ పనులు చేపడతామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. రెవెన్యూ, హెల్త్ ,ఎన్ డి ఆర్ ఎఫ్, బృందాలు వరద సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి విపత్తుల నిధుల నుండి లంక గ్రామాలు ముంపుని కాపాడుతామని అన్నారు.



## ఇదేం ఇందిరమ్మ రాజ్యం?

- ఇదేం ప్రజాపాలన?
- ఇదేం ప్రజాస్వామ్యం?
- రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కౌశిక్ కి రెడ్డి క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,మహానాడు:**

ఇదేం ప్రజాస్వామ్యం? ఇదేం ప్రజాపాలన? మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ కి రెడ్డి క్షమాపణ చెప్పాలి. రాళ్లు, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య.

పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం. ఇంటి మీదకు వస్తామని ప్రెస్‌మీట్‌లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైంది.

పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

## గాంధీనా ? గాడ్సేనా ?

- దాడి చేసే వరకు పోలీసులు ఏం చేస్తున్నారు ?
- కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి పోలీసుల వైఫల్యమా ? ప్రభుత్వ ప్రోత్సాహమా?
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ, అతని అనుచరుల దాడిని ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**



పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో 9 నెలలలో కొత్త రకం పాలన చూస్తున్నాం. కాంగ్రెస్ సర్కార్ దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తుంది. ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ దాడులు. అరికెపూడి కాంగ్రెస్ లో చేరింది నిజం .. పీఏసీ పదవి రావడంతో ఆయన నేను ప్రతిపక్షంలోనే ఉన్నాను అన్నాడు.

మరి ప్రతిపక్షంలో ఉంటే బీఆర్ఎస్ కండువా కప్పుకోండి. ఇద్దరం కలిసి మీ ఇంటి మీద బీఆర్ఎస్ జెండా ఎగిరేద్దాం అన్నాడు. సమాధానం చెప్పాల్సిన అరికెపూడి అసభ్యకరంగా మాట్లాడడం, అనుచరులతో వచ్చి ఇంటి మీద దాడి చేయడం దుర్మార్గం. కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు, అరికెపూడి గాంధీని భారీ కాన్వాయ్ తో కౌశిక్ రెడ్డి ఇంటి వరకు ఎలా అనుమతించారు ?

రాళ్లు, పూలకుండీలు, టమాటాలతో దాడి చేసే వరకు పోలీసులు ఏం చేస్తున్నారు ? కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి పోలీసుల వైఫల్యమా ?

## ఆంధ్రా, తెలంగాణ అని రెచ్చగొట్టింది రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి ఉన్మాద చర్య
- న్యాయం కోసం సీపీ ఆఫీసు మెట్లు ఎక్కాం
- సైబరాబాద్ సీపీ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం సందర్భంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి



**హైదరాబాద్, మహానాడు:**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి ఉన్మాద చర్య. భౌతిక దాడులు చేయడం దారుణం. కెసిఆర్ తెలంగాణ ఉద్యమాన్ని సాధించి అభివృద్ధి దారిలో నడిపించారు. దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ మీద అతని అనుచరులమీద తక్షణం కేసులు పెట్టాలి. ప్రోత్సహించిన పోలీసులను తక్షణం సస్పెండ్ చేయాలి. అప్పటి వరకు మేము ఇక్కడ కదిలేది లేదు. దాడి చేసిన వారు రాస మర్యాదలతో పోలీస్ స్టేషన్ లో ఉంటే, మేము న్యాయం కోసం సీపీ ఆఫీసు మెట్లు ఎక్కాం. న్యాయం కోసం ఇక్కడ నిరసన చేస్తున్నాం.

**ఆంధ్రా, తెలంగాణ అని రెచ్చగొట్టింది రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

ఢిల్లీలో రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాలని రేవంత్ ప్రయత్నం చేశాడు. ఆంధ్రా, తెలంగాణ అని రెచ్చగొట్టింది రేవంత్ రెడ్డి. బీహార్ అధికారులపై విమర్శలు చేసింది రేవంత్ రెడ్డి. బతుకు దెరువు కోసం హైదరాబాద్ వచ్చావు అని గాంధీ, కౌశిక్ ను రెచ్చగొట్టాడు. మేము అందరినీ తెలంగాణ బిడ్డలుగా చూశాం. ఏ అధికారిని అయినా గౌరవించాం. గాంధీ గాడ్సే గా మారారు. రేవంత్ ఎందుకు స్పందించడం లేదు?

దానం నాగేందర్ నీకు దమ్ముందా. ఇంటిని చుట్టు ముడతావా?గులాబీ దండు వల్లే నువ్వు గెలిచావ్ మర్చిపోయావా? తెలంగాణ సమాజం మీద దాడి చేస్తే ఊరుకోం. రేవంత్ రెడ్డి మీరు భయపెడితే మేము భయపడం. ఐదేళ్లలో అధికారంలోకి వచ్చేది మేమే. సీఎం, స్పీకర్, డిజిపి ముగ్గురు స్పందించాలి. స్పీకర్ మాటలకు చేతలకు తేడా ఉంది.

## పాడి కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన మాజీ మంత్రి కొప్పుల

**హైదరాబాద్,మహానాడు:**



పాడి కౌశిక్ రెడ్డిపై దాడి ముఖ్యమంత్రి కనుసన్న లోనే జరిగింది అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్య ఇది పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతుందన్నారు.

అరికపూడి గాంధీ స్వయంగా కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరాడని, ఇవన్నీ పదవి కోసం నాటకాలు ఆడుతున్నాడు.దేశ చరిత్రలో PAC చైర్మన్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలి.. కాని ఈ అనవాయితీ తుంగలో తొక్కి ఒక కొత్త నీతి మాలిన రాజకీయానికి తెరలేపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.

## ఇంకా ఎంతమంది రైతుల ప్రాణాలను బలిపెట్టాలి?

- నిన్న... రైతు సురేందర్ రెడ్డి..నేడు... రైతు సాగర్ రెడ్డి
- ఇంకెంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ కళ్ళు చల్లారుతాయి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా సర్కారు మొద్దు నిద్ర వీడటం లేదు. రుణమాఫీ కాలేదని కొందరు–పెట్టుబడి సాయం రైతు భరోసా లేక కొందరు ప్రాణాలు వదులుకోవడం ఆందోళనకరం.

కేసీఆర్ రైతును రాజును చేస్తే ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రాణాలు తీస్తుంది.

రైతు రుణమాఫీ అంత బోగస్, రైతు భరోసా కూడా బోగస్.

నిన్న... రైతు సురేందర్ రెడ్డి.. అటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా రుణమాఫీ కాకపోవడంతో మేడ్చల్‌లో వ్యవసాయ కార్యాలయం సాక్షిగా ఆత్మహత్య చేసుకున్నాడు. తన తల్లికి, తనకు ఉన్న రుణం మాఫీ కాకపోవడంతోకాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాకు బలైపోయాడు.

నేడు... రైతు సాగర్ రెడ్డి..భార్యాభర్తలిద్దరిలో ఒక్కరి కూడా రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో జగిత్యాలలో పురుగుల మందు తాగి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. తన పేరిట ఉన్న లక్షన్నర రుణం, తన భార్య పేరిట ఉన్న లక్షా 60 వేల రుణంలో ఏ ఒక్కరి రుణం మాఫీ అయినా గట్టెక్కుతానని గంపెడాశలు పెట్టుకుని దారుణంగా మోసపోయాడు..

ముఖ్యమంత్రి చేసిన తీరని ద్రోహానికి ఇంకా ఎంతమంది రైతులు ప్రాణాలను బలిపెట్టాలి ? ఏకకాలంలో అందరికీ 2 లక్షల రుణమాఫీ అని ఇచ్చిన మాటతప్పిన సీఎంను ఏం చేయాలి ? డిసెంబర్ లో పెట్టిన డెడ్ లైన్ సెప్టెంబర్ దాటినా అమలుకాకపోతే దగాపడ్డ అన్నదాతలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలి ?



49,500 వేల కోట్ల రుణమాఫీలో పావుశాతం కూడా చేయకుండా, చేతులెత్తేసినందుకు రైతన్నలకు క్షమాపణలు చెప్పండి. ఇంకెంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ కళ్ళు చల్లారుతాయి? రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు చేయటం కాదు రాష్ట్రం లో ఏం జరుగుతుందో చూడు..

రైతులు ఆత్మ హత్యలు చేసుకోవద్దు..ధైర్యంగా ఉండాలని కోరుతున్నాను




## యానాదుల కాలనీలో నిత్యవసరాల కిట్టును పంపిణీ చేసిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట,మహానాడు:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైనటువంటి ప్రాంతాల వారికి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు రకాల సరుకులను అందించే కార్యక్రమం చేపట్టింది. ఈరోజు జగ్గయ్యపేట పట్టణంలో కాకాని నగర్ యానాదుల కాలనీ వారికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా బాధితులకు నిత్యవసరాల సరుకుల కిట్లను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు మరియు కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గానికి అపారనష్టం

- కేంద్ర బృందానికి వివరించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**కొండపల్లి,మహానాడు:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఏపీలో ఎన్నడూ రానంతగా కృష్ణానదికి వరద వచ్చిందని, ముఖ్యంగా బుడమేరు వరదల వల్ల మైలవరం నియోజకవర్గానికి అపార నష్టం కలిగిందని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కేంద్ర బృందం సభ్యులకు వివరించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టం అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటిస్తోంది.

కొండపల్లి శాంతినగర్ – కవులూరు గ్రామాల మధ్య బుడమేరుకు పడిన గండ్లు, వాటిని పూడ్చిన వైనం, ఇక్కడి నుంచి వరద నీరు పొలాలను, విజయవాడ నగరాన్ని ముంచెత్తిన వైనం గురించి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు కేంద్ర కమిటీ సభ్యులకు సమగ్రంగా తెలిపారు.

కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వరద పరిస్థితిని వివరించారు.

వరద పరిస్థితి, నష్టం అంచనా, ప్రధానంగా వ్యవసాయం, చెరువులు హార్టికల్చర్, పశు సంవర్ధక, మత్స్య, పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, నీటి వనరులు, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల్లో సంభవించిన నష్టాలపై కేంద్ర బృందానికి ఎమ్మెల్యే



వసంత కృష్ణ ప్రసాద్ సుదీర్ఘంగా వివరించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్‌లు వరద నీటితో నిండాయని సెంట్రల్ టీంకు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా డెల్టా మీదుగా కొల్లేరు సరస్సులో కలిసే బుడమేరు ఉప్పొంగిన కారణంగా ముంపుకు గురైన విజయవాడ నగరం పరిస్థితిని వివరించారు.

బుడమేరుకు సామర్థ్యానికి మించి నీరు రావడం, గండ్లు పడటం, ప్రవాహానికి ఆటంకాలు కలగడం, విజయవాడ బ్యారేజ్ కు రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కులు వరద నీరు రావడం తదితర కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు.

పంటలు, రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర బృందానికి తెలిపారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్యశాఖ పెద్ద యజ్ఞం

- ఇంటింటికీ ఉచితంగా అత్యవసర మెడికల్ కిట్లు
- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

**గొల్లపూడి,మహానాడు:**

నారాయణ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్ చింతారెడ్డిపాలెం (నెల్లూరు), ఎపీఎం అండ్ హెచ్ ఎన్టీఆర్ జిల్లా వారు విజయవాడ రూరల్ మండలంలో షాబాద–జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి, రాయనపాడు, పైడూరుపాడు, గొల్లపూడి గ్రామాల్లో ఇంటింటికీ ఉచితంగా అత్యవసర మెడికల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గొల్లపూడి సాయిపురం కాలనీలో తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేతుల మీదుల మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దేవినేని ఉమా మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సైనికుల్లా పనిచేస్తూ, సేవలందిస్తున్నారన్నారు. మంత్రి నారాయణ సూచనల మేరకు వరద భాదితలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాదికి పైగా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు. అధిక వర్షం–వరదల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధుల నుండి రక్షణ పొందాలని సూచించారు.

## గాంధీ పాలన కాదు.. గాడ్సే పాలన

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి హేయమైన చర్య
- తెలంగాణ లో అప్రకటిత ఎమర్జెన్సీ
- ఇందిరమ్మ రాజ్యమంటే ఆరాచకమా?
- అరికెపూడి గాంధీ, ఆయన అనుచరుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి
- దాడికి సహకరించిన పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిసున్నాం
- వచ్చేది కేసీఆర్ పాలనే ..అందరి లెక్కలు తెలుస్తాం
- మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండిపాటు

**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గాంధీ పాలన కాకుండా గాడ్సే పాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు జరిపిన దాడి హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

ఇందిరమ్మ హయాంలో దేశంలో ప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తే రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. సిద్ధిపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి, ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ రౌడీల దౌర్జన్యం, ఈ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులు రేవంత్ రెడ్డి సర్కారు దురాగతాలకు నిదర్శనమని ఆయన పేర్కొంటూ ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా? అని నిలదీశారు.

కూకట్‌పల్లి నుంచి గూండాలు, రౌడీషీటర్ తో కలిసి 20 కార్లలో అరికెపూడి గాంధీ మిట్ట మధ్యాహ్నం వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కౌశిక్ రెడ్డి పై హత్యాయత్నం చేస్తుంటే



పోలీసులు ఏం చేస్తున్నారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. గాంధీ జరిపిన దాడిని పర్యవేక్షించి రూల్ ఆఫ్ లా ఉల్లంఘనకు పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముగాసిన పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని ఆయన తెలిపారు. వచ్చేది కేసీఆర్ పాలనేనని అందరి లెక్కలు తెలుస్తామని ఆయన హెచ్చరించారు. అరికెపూడి గాంధీపై, ఆయన అనుచరుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఈ నెల 14న కోవూరు యువతకు జాబ్ మేళా

- జాబ్ మేళాలో 32 కంపెనీలు పాల్గొంటాయి
- 10 నుంచి ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ దాకా అర్హులే
- రిక్రూట్ అయ్యే యువకులకు 1.65 లక్షల నుంచి 5.7 లక్షల వార్షిక వేతనం
- జాబ్‌మేళాలో టెక్ మహేంద్ర, అమర్ రాజ, ఎంఆర్ఎఫ్ టైర్స్, రిలియన్స్, అపోలో ప్రతినిధులు
- కోవూరు నియోజకవర్గ యువకులకు తొలి ప్రాధాన్యత
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,మహానాడు:**

యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఎన్నికల హామీల అమలులో భాగంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 14 న (శనివారం) కనుపర్తిపాడు లోని



విపిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. టెక్ మహేంద్ర, అమర్ రాజ, ఎంఆర్ఎఫ్ టైర్స్, రిలియన్స్, అపోలో, హెటెరో డ్రగ్స్, పేటిఎం లాంటి 32 పారిశ్రామిక, ఫార్మా, సాఫ్ట్ వేర్ సంస్థల ప్రతినిధులు ఈ జాబ్ మేళా ద్వారా రిక్రూట్మెంట్ చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో అందుతున్నాయన్నారు.

10వ తరగతి మొదలు ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ చదివిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపిక అయ్యే అభ్యర్థుల విద్యార్హతను బట్టి సంవత్సరానికి 1.65 లక్షల నుంచి 5.7 లక్షల వార్షిక వేతనం లభించే అవకాశముందన్నారు.

## సహాయ కార్యక్రమాలు చేయడంతో 'తానా' భేష్

- దుస్తులు పంపిణీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**జయవాడ,మహానాడు:**

9వ రాష్ట్రంలో ఏ. విపత్తు వచ్చిన ముందుగా స్పందించి సహాయం చేసే 'తానా' సేవలు భేష్ అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గతంలో కరోనా వచ్చిన సమయంలో సేవా కార్యక్రమాలతో పాటుగా మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారని, ఇప్పుడు వరద బాధితులను ఆదుకోదానికి 11 రకాల నిత్యావసరాలతో కిట్లను అందచేస్తున్నారని ఆయన చెప్పారు.

గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పాతూరు నాగభూషణం పార్కు దగ్గర వరద బాధితులకు తానా ఆధ్వర్యంలో సహాయం అందచేసే కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై 80 మంది శానిటరీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

7

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖

## విదేశాల్లో దేశ ప్రతిష్ఠతను దెబ్బ తీస్తే ఊరుకోం

- రాహుల్‌కు ఎంపీ డీకే అరుణ హెచ్చరిక



మహబూబ్‌నగర్, మహానాడు: అమెరికాలో భారత దేశ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా మాట్లాడిన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన అరుణమ్మ ఈ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. భారత దేశాన్ని విభజించేందుకు కుట్ర పన్నుతున్న శక్తులకు రాహుల్ గాంధీ అండగా నిలవడం సిగ్గు చేటు అన్నారు. భారత దేశంలో ఉంటూ.. ఇక్కడ స్వేచ్ఛ లేదని మాట్లాడటం చేతకానితనమన్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం, రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని దుమ్మెత్తిపోశారు.

జమ్మూ కాశ్మీర్‌లో దేశ-వ్యతిరేక విధానాలకు మద్దతిస్తూ ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి విదేశీ వేదికలపై భారతదేశానికి వ్యతిరేక ప్రకటనలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రతిసారి దేశ భద్రతను, రక్షణ రంగాన్ని తక్కువ చేసి మాట్లాడటం అలవాటు అయిపోయిందని విమర్శించారు.

తన వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలను రాహుల్ దెబ్బతీస్తున్నారన్నారు. ఇప్పటికయినా బేషరతుగా ఈ దేశ ప్రజలకు రాహుల్ క్షమాపణ చెప్పాలని అరుణ డిమాండ్ చేశారు.



## బాధితులకు ఎమ్మెల్యే తాతయ్య వరద సాయం

జగ్గయ్యపేట,మహానాడు: బలుసుపాడు, తక్కెళ్ళపాడు గ్రామాలలో వరద బాధితులకు నిత్యవసరాల సరుకులను స్థానిక నేతలతో కలిసి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధితులకు అందించారు. జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, బలుసుపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పసుల నరసింహారావు, తక్కెళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసురాం, బలుసుపాడు మాజీ సర్పంచ్ చల్ల వరమ్మ, వల్లెపు శ్రీను మరియు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి చేతులు -పెద్ద సాయం

- వరద బాధిత విద్యార్థులకు పురిటిగడ్డ ప్రభుత్వ పాఠశాల చిన్నారుల చేయూత







కె.కొత్త పాలెం,మహానాడు: వరదల్లో విద్యా సామగ్రి కోల్పోయి చదువులకు దూరమైన మోపిదేవి మండలం కె.కొత్త పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నిచ్చి వాళ్లకు నోట్ పుస్తకాలు ,ఇతర విద్యా సామగ్రి ని అందించిన చల్లపల్లి మండలం,పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు..వాళ్ళు దాచుకున్న పాకెట్ మనీ నాలుగు వేల రూపాయలతో నోటు పుస్తకాలు కొని, కొత్త పాలెం ప్రభుత్వ పాఠశాలకు స్వయంగా వెళ్లి అందించిన చిన్నారులు. నియోజక వర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారులు సేవా భావాన్ని బుద్ధ ప్రసాద్ అభినందించారు. చిన్ననాటి నుండే సాటి వారికి సాయ పడేలా విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం చంద్రబాబు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా)





మహానాడు: ప్రజల పట్ల అంకితభావంతో పని చేసే దార్శనిక నాయకుడు చంద్రబాబు. బాబు ని రాజకీయంగా ఎదుర్కొనే శక్తిని వ్యక్తులు, జగన్ లాంటి అరాచక శక్తులు అక్రమ కేసులు మోపినా నేటి వరకు న్యాయ స్థానాల్లోనూ ఏ ఆరోపణలైనా నిరాధారం గానే మిగిలాయి, హైదరాబాద్, ఐ.ఎమ్.జి భూ కేటాయింపులో అక్రమాలు జరిగాయని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ 2012లో వైసీపీ నాయకుడు విజయసాయి రెడ్డి తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను ఆరోపణల్లో ఆధారాలు లేవని కోర్టు కొట్టివేసింది.

జగన్ మోహన్ రెడ్డి లాంటి క్రిమినల్ అధ్యక్షతన రాష్ట్రంలోని క్రిమినల్ అందరూ కలిసి ఒక్కటే సంఘంగా ఏర్పడితే ఆది వైసిపి పార్టీ, అధికారంలో ఉన్నన్ని రోజులు దందాలు, దోపిడీలు, మాఫియాలు నడిపిన వైసిపి నాయకులు, వాటి ప్రశ్నించిన వారి పై దౌర్జన్యాలు, అక్రమ కేసులు నమోదు చేశారు, ఎన్నికల్లో ప్రజలు వీళ్ళకు ఓటుతో ఛీ కొట్టినా వీళ్ళ బుద్ధి మారలేదు, నదిలో పడవలు వదిలి ప్రకాశం బ్యారేజి కూల్చడానికి కుట్రచేశారు, ప్రజల ప్రాణాల పట్ల విలువ లేని ఇలాంటి వ్యక్తులు దేశానికి, సమాజానికి చీడ పురుగులు.. కుట్రలు చేసిన వీరందరికీ శిక్షణ తప్పవు.

## ఎం.ఎస్.ఎం.ఈలను ప్రోత్సహించేలా త్వరలో నూతన విధానం

- క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టు ద్వారా రూ.5 వేల కోట్లు ఋణ సౌకర్యం
- ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి,మహానాడు: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా త్వరలో నూతన ఎం.ఎస్.ఎం.ఈ.విధానాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండ పల్లి శ్రీనివాస్ తెలిపారు.

గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సచివాలయంలో సమీక్ష జరిగినట్లు ఆయన తెలిపారు.

2014-19 మధ్య కాలంలో ఎమ్.ఎస్.ఎం.ఈ.లను ప్రోత్సహిస్తూ పలు విధానాలు అమలు చేయడంతో పాటు 2018 లోనే ఎం.ఎస్.ఎం.ఈ. డవలెప్మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కేంద్ర నిధులను పెద్ద ఎత్తున వినియోగించుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ విధానాలు అన్నీ పూర్తిగా నీరుగారిపోయాయని, ఎమ్.ఎస్.ఎం.ఈ.లు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు.

దాదాపు రూ.1,500 కోట్ల మేర ప్రోత్సహకాలను ఎమ్.ఎస్.ఎం.ఈ. చెల్లింపు చేయకుండా నిలుపుదల చేసిందన్నారు. అటు వంటి ఇబ్బందికర పరిస్థితులను అన్నింటినీ అధిగమిస్తూ ఎమ్.ఎస్.ఎం.ఈ.ల్లో నూతనోత్సహాన్ని తీసుకు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎటు వంటి కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎమ్.ఎస్.ఎం.ఈ.లకు దాదాపు రూ.5 వేల కోట్ల మేర ఋణ సౌకర్యం కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు పర్చే క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టుకు రూ.100 కోట్ల గ్రాంట్‌ను ముఖ్య మంత్రి ప్రకటించడం జరిగిందన్నారు.





ర్యాంప్ కార్యక్రమం క్రింద రాష్ట్రానికి రూ.100 కోట్ల మేర నిధులను కేంద్రం మంజూరు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని టీ, కిరణా షాపులు మొదలు కొని అన్ని ఎం.ఎస్.ఎం.ఈ.లను రిజిష్టరు చేసి వాటి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాన్ని పెంపొందిస్తూ, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కామన్ ఫెసిలిటీస్ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల ఎం.ఎస్.ఎం.ఈ.లను పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు, వాటికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

జిల్లాల విభజనకు ముందు 13 ఉమ్మడి జిల్లాల్లోనే జిల్లా పరిశ్రమల కేంద్రాలు ఉన్నాయని, అవి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయన్నారు. వాటితో పాటు నూతన జిల్లాల్లో కూడా జిల్లా పరిశ్రమల కేంద్రాలను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆయా కేంద్రాలను అనుసంధానం చేసి ఎం.ఎస్.ఎం.ఈ.లకు అవసరమైన అత్యుత్తమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఏ.పి.ఐ.ఐ.సి.ల్లో ఎంతో భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఉన్న పార్కులకు అదనంగా మరో 50 పార్కులను, పిపిపి విదానంలో మరిన్ని పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ట్రేడ్ ప్రామోషన్ కార్పొరేషన్ను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో వృత్తి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అచ్యుతాపురం పూడిలో రూ.250 కోట్లతో టెక్నాలజీ కేంద్రాన్ని ఇప్పటికే ఏర్పాటు చేసి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా అమరావతిలో కూడా మరో టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రెండు కేంద్రాలను అనుసంధానం చేస్తూ హబ్ అండ్ స్పోక్ మోడల్ లో మరో పది కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెద్ద ఎత్తున పెంచేందుకు పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

## జన్మభూమిపై 'తానా' చూపుతున్న ప్రేమ మరువలేనిది

- 10వ డివిజన్‌లో తానా ఆధ్వర్యంలో కిట్లను అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ,మహానాడు: 'తానా' ఫౌండేషన్ జన్మభూమిపై చూపుతున్న ప్రేమ మరువలేనిదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తానా ఫౌండేషన్ వారు నాణ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు అందచేస్తారని చెప్పారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ పరిధిలోని టవరైన్ రోడ్డులో వరద బాధితులకు తానా ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ హాజరై బాధితులకు నిత్యావసరాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. తానా వారు విజయవాడలో గతంలోనే కాకుండా ఇప్పుడు వరదలు వచ్చిన సమయంలో కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. గతంలో కరోనా వచ్చిన









సమయంలో మన దేశంలో లభించని ఎన్నో రకాల మందులను, ఆక్సిజన్ సిలెండర్లను అమెరికా నుంచి తెప్పించి ఇక్కడ ఉచితంగా అందచేశారన్నారు.

ఇప్పుడు తుఫాను, వరదల కంటే పెద్ద విపత్తు వచ్చిందని, ఇలాంటి సమయంలో బాధితులకు అండగా ఉండేందుకు తానా వారు వచ్చి నిలబడ్డారని చెప్పారు. విజయవాడలో వరదలు వచ్చిన దగ్గర నుంచి నిత్యం ఏదో ఒక ప్రాంతంతో సేవా కార్యక్రమాలను ని ర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. కూరగాయలు, నిత్యావసరాలను అందచేసి వారికి సహాయం చేసి పేదలకు అండగా ఉన్నారన్నారు.

తానా వారు ఏ కార్యక్రమం చేసినా నాణ్యమైన సేవలు అందచేస్తారని చెప్పారు. ఇక్కడ పుట్టి, చదువుకుని అమెరికాలో స్థిరపడి న వారు ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం నిజంగా అభినందనీయమన్నారు. పేదలకు చేస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేసే శక్తి ఆ భగవంతుడు వారికి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

కార్పొరేట్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ వరదల కారణంగా ఇబ్బందులు పడ్డ వారికి అమెరికా నుంచి వచ్చి ఇక్కడ ప్రజల గురించి ఆలోచనలు చేయడం, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తానా వారికి తమ డివిజన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పుట్టగుంట రమేష్, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి క్రాంతి శ్రీ, రత్తయ్య నాయుడు, మన్నే జయప్రకాష్, చలసాని వాసు తదితరులు ఉన్నారు.

## సీతారాం ఏచూరి కన్నుమూత

న్యూఢిల్లీ,మహానాడు: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో తీవ్ర ఇన్ఫెక్షన్తో ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త విని దేశ నలుమూలల నుంచి సీపీఎం నేతలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఏచూరి



కమ్యూనిస్ట్ పార్టీకి ఒక ఐకాన్ గా వెలుగొందారు. తొలుత ఒక జర్నలిస్టుగా పనిచేసి, అంచలంచెలుగా దేశస్థాయి రాజకీయ నాయకుడిగా ఎదిగి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాగొంతుకలా తన జీవితాంతం పనిచేశారు.

## సీతారాం ఏచూరి మృతి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్,మహానాడు: ప్రముఖ మార్క్సిస్టు నేత, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సమితి ప్రగఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు కూనంనేని తెలిపారు. ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు.

### కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం బాధాకరం

- సురవరం సుధాకర్ రెడ్డి

సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణ వార్త చాలా బాధ కలిగించింది. ఆయన నిమోనియా (శ్వాసకోస వ్యాధి) ఆలిండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో చికిత్స తీసుకుంటారని తెలిసినా, కోలుకుంటారని భావించాను. సీతారాం ఏచూరి ముందు హైదరాబాద్ నిజాం కాలేజీలో చదివారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో చదువుతూ మార్క్సిస్టు పార్టీలో చురుకైన కార్యకర్తగా మారారు. అంచలంచెలుగా ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యత స్వీకరించారు. మంచి వక్త. ఆయన అనేక సమకాలిన సమస్యలపైన గ్రంథ రచనలు చేశారు. ఆయన తెలుగు, ఇంగ్లీష్, హిందు, తమిళం, బెంగాలి, తదితర భాషలలో మాట్లడగలిగేవారు. 2004లో వామపక్షాలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని బలపర్చినప్పుడు కామన్ మినమ్ ప్రొగ్రామ్ (కనీస ఉమ్మడి కార్యక్రమం) తయారు



చేయడంలో కామ్రేడ్ ప్రకాశ్ కారత్, సీతారాంఏచూరి, ఏబి బర్ధన్, డి.రాజా కలిసి పనిచేశాం. ఆయన ప్రధాన కార్యదర్శి అయిన తరువాత వామపక్షాల ఐక్యతను విస్తృతం, పటిష్టం చేసేందుకు మంచి కృషి చేశారు.

### ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- ఎమ్మెల్యే కాలవ ప్రకటన

రాయదుర్గం,మహానాడు: నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిత కాలం అలు పెరగని పోరాటం సాగించిన కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మరణం అత్యంత దురదృష్టకరమని తెలుగుదేశం



పొలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుగడ్డపై జన్మించిన సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి మంచి నాయకుడిగా ఎదిగారని ఆయన కొనియాడారు.

### ఏచూరి మృతికి మాజీ సిజెఐ ఎన్వీ రమణ సంతాపం

ఏచూరి అవిశ్రాంత పోరాట యోధుడు అని మాజీ సిజెఐ ఎన్వీ రమణ కొనియాడారు. అభ్యుదయ భావాలు మెండుగా ఉన్న నిండైన రాజకీయ వేత్త. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాజీలేని పోరాటం చేసిన యోధుడు ఏచూరి అని తన సంతాప సందేశంలో తెలియజేశారు. ప్రతిపక్షాల ఐక్యతకు కృషి చేసిన జాతీయ నేత ఏచూరి,



తెలుగు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి గళం విప్పారని, ఆయన మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని నష్టమని అన్నారు. విద్యావేత్త, నిగర్వి, బలహీనవర్గాల గొంతుకగా నిలిచిన ఏచూరి మృతి జాతీయ రాజకీయాలకు తీరని లోటు అన్న జస్టిస్ ఎన్వీ రమణ.. ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

### సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

సీపీఎం సీనియర్ నేత సీతారాం ఏచూరి మృతి పట్ల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు.



రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశ ప్రజలకు సుపరిచితులయ్యారని అన్నారు.

### చంద్రబాబు సంతాపం

సీతారాం ఏచూరి మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అత్యంత గౌరవప్రదమైన నాయకుడు ఏచూరి. రాజకీయాలకు అతీతంగా గుర్తింపు తెచ్చుకున్న నేత. ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. ఏచూరి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రి నారా లోకేష్ ...

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీవ్ర విషాదం నింపింది. ప్రజాపోరాట యోధుడిని కోల్పోయాం. ప్రజా ఉద్యమాలకే జీవితం అంకితం చేసిన వారికి కన్నీటి



నివాళులు అర్పిస్తున్నాను. అమర్ రహే కామ్రేడ్ సీతారాం ఏచూరి అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

మాజీ ఎంపీ. బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి



హైదరాబాద్,మహానాడు: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం పట్ల మాజీ ఎం.పీ. బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలిపారు. నాలుగు దశాబ్దాల కాలం నుంచి సీతారాంతో వ్యక్తిగత పరిచయం ఉందని, గత ఏడాది వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన ఒక కార్యక్రమంలో కలిసి పాల్గొన్నట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ తో కలిసి పలుమార్లు సీతారాం తో భేటీ అయినట్లు వినోద్ కుమార్ తెలిపారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖

## ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళం

- సీఎం సహాయ నిధికి రూ.50 లక్షలు అందజేత



విజయవాడ, మహానాడు: వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ నాయకుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళాన్ని ప్రకటించారు. సర్వం కోల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న వరబాధితులను ఆదుకోవడానికి తన శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ.50 లక్షలు సాయాన్ని సీఎం చంద్రబాబును కలిసి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో శివశక్తి కంపెనీ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, వినకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు.



## మంత్రి సంధ్యారాణి ఎస్కార్ట్ వాహనానికి ప్రమాదం

సాలూరు, మహానాడు:
రాష్ట్ర మహిళ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎస్కార్ట్ వాహనానికి ప్రమాదం జరిగింది. మంత్రి గురువారం మెంటాడ మండలం పర్యటనకు వెళుతుండగా, రామభద్రపురం మండలం బూసాయవలస వద్ద ఎస్కార్ట్ వాహనాన్ని వ్యాన్ ఢీకొంది. ఈ ఘటనలో ఆ వాహనదారుడికి, నలుగురు కానిస్టేబుళ్ళకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## 32 డివిజన్లలో నీరు దాదాపు తగ్గిపోయింది

- మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు బోండా ఉమా, కొలికపూడితో కలిసి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ గురువారం పర్యటించారు. పాయకాపురం, వుడా కాలనీ, జర్నలిస్టు కాలనీ, కండ్రిక, ఆంబాపురాల్లో సహాయక చర్యలను పరిశీలించారు.






పలు ప్రాంతాల్లో స్వల్పంగా ఉన్న వరద నీటిని బయటికి పంపింగ్ చేయడంపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాయకాపురం నుంచి ముస్తాబాద వరకూ బుడమేరు ప్రవహించే మార్గం పరిశీలించారు.

ఇళ్ళ మధ్య ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతిన బుడమేరు లోకి తరలించేలా ఏర్పాట్లు చేయాలని నారాయణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఏమన్నారంటే.. విజయవాడలో మొత్తం 32 డివిజన్లలో నీరు దాదాపు తగ్గిపోయింది. ఒకట్రెండు డివిజన్లలో వరద నీరు కొద్దిగా నిల్వ ఉంది. నీటిని బయటకు పంపింగ్ చేసేందుకు అవసరమైన చోట రోడ్లకు గండ్లు కొడుతున్నాం. రేపు సాయంత్రానికి మొత్తం నీరు బయటికి పంపింగ్ చేస్తాం. అన్ని డివిజన్లలో శానిటేషన్ కూడా పూర్తి కావస్తోంది. వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి నెలకొంటుంది.

## స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలి

- స్పీకర్‌ను కోరిన కాంట్రాక్టు సిబ్బంది

నర్సీపట్నం, మహానాడు: జీవో నెంబర్ 115ను రద్దు చేయాలని, 15 ఏళ్ళుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక ఏరియా ఆసుపత్రిలోని నర్సులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి వినతిపత్రం అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సానుకూలంగా స్పందించి, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబుతో ఫోన్లో మాట్లాడారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల సమస్యలపై యూనియన్ ప్రెసిడెంట్ ను కృష్ణ బాబుని కలవాలని సూచించారు. ఈ పరిణామంపై కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం సీహెచ్‌ఎస్సీ, పిహెచ్‌సీ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## రక్షణ గోడలు నిర్మించి, ఏలేరు వరదను అడ్డుకోండి

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశం

జగ్గంపేట, మహానాడు: జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఏలేరు వరద ఉద్ధృతితో గండ్లు పడిన ప్రాంతాన్ని జగ్గంపేట శాసన సభ్యుడు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు ఇరిగేషన్ ఏఈ శేషగిరిరావు, ఇరిగేషన్ డీఈ శ్రీనులతో కలిసి పరిశీలించారు. అనంతరం తిరుమలి రెగ్యులేటర్ పరిస్థితిని తనిఖీ చేశారు. సందర్భంగా



ఎమ్మెల్యే నెహ్రూ అధికారులతో మాట్లాడుతూ జగ్గంపేట మండలం ఇర్రిపాక నుండి కిర్లంపూడి మండలం ముక్కొల్లు వరకు ముంపు ప్రాంత గ్రామాలలో రక్షణ గోడలు నిర్మించి, గట్టి చర్యలు చేపట్టి రాబోయే రోజుల్లో ఏలేరు వరదను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కుంచే తాతాజీ, బదిరెడ్డి అచ్చన్న దొర, మల్లిరెడ్డి సిరి, మండపాక అప్పన్న దొర పాలం శెట్టి బాబ్జి, జ్యోతుల వీరభద్రరావు, మంచం బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.



చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలో ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన వినుకొండ శాసన సభ్యుడు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, నాయకులు.

## రిజర్వేషన్లకు రాహుల్ వ్యతిరేకం

- అమెరికాలో బయటపడ్డ కాంగ్రెస్ నిజస్వరూపం
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మండిపాటు

హైదరాబాద్, మహానాడు:
అమెరికాలో కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్కడి సమావేశాల్లో భారత వ్యతిరేక వ్యక్తులు, శక్తులతో సమావేశం కావడంపై భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తీవ్రంగా మండిపడ్డారు. అణువణువునా భారతదేశాన్ని వ్యతిరేకిస్తూ, విభేదిస్తూ, అవకాశం ఉన్నప్పుడల్లా భారతదేశంపై విషం చిమ్మే అమెరికా శాసన సభ్యురాలు, పాకిస్తాన్ సమర్థకురాలు ఇల్హాన్ ఒమర్‌తో రాహుల్ గాంధీ సమావేశమవ్వడాన్ని తప్పుబట్టారు. ఈ మేరకు ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

భారతదేశంలో రిజర్వేషన్లను పరిస్థితులు అనుకూలిస్తే రద్దు చేస్తామని రాహుల్ వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. రిజర్వేషన్ల విషయంలో రాహుల్ గాంధీ అసలురంగు, కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. విదేశీ పర్యటనల్లో భారతదేశం పట్ల, భారతదేశ ప్రజాస్వామ్యం పట్ల, భారత ప్రజలను అవమానించేలా విమర్శలు చేయడం రాహుల్ గాంధీకి పరిపాటిగా మారిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రజామోదంతో బీజేపీ గెలుపొందితే.. ఆఖరుకు ప్రజల తీర్పును సైతం అవమానించేలా రాహుల్ మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని కించపర్చడమేనని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్నంతవరకు రిజర్వేషన్లను రద్దు చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

నెహ్రూ నుంచి మొదలు సామాజికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లు వ్యతిరేకించారని, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్‌ను ఓడించిన దౌర్భాగ్య చరిత్ర కాంగ్రెస్ దేనని దుయ్యబట్టారు. రాహుల్... తాను ప్రధానమంత్రి కాలేకపోతున్నాననే అక్కసుతో దేశం మీద విషం చిమ్మడం, భారతదేశం పట్ల చులకనగా మాట్లాడటం దుర్మార్గమని, గత ఎన్నికలు సరిగ్గా జరగలేదని, బీజేపీ గెలుపును తప్పుబట్టడం అంటే ప్రజాస్వామ్యంలో ఓటర్లను అవమానపర్చడమేనని



దుమ్మెత్తిపోశారు.

గతంలో ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణంపై భారత్–కెనడా మధ్య దౌత్య పరమైన వివాదం చెలరేగినప్పుడు ఇల్హాన్ ఒమర్ కెనిడియన్ దర్యాప్తునకు మద్దతివ్వాలని అమెరికాను కోరారు. ఆర్టికల్ 370 ను వ్యతిరేకించడమే కాకుండా, హిందువులపై ద్వేషాన్ని పెంచడంలో కుట్రదారుతో రాహుల్ సమావేశమయ్యారని విమర్శించారు. భారత్ ను వ్యతిరేకించే వ్యక్తులు, శక్తులతో రాహుల్ గాంధీ సమావేశం కావడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.

## కులగణనతో బీసీలకు న్యాయం చేయాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, మహానాడు: దేశవ్యాప్తంగా కులగణన కోసం ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 తేదీ శనివారం హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వద్ద చేపట్టనున్నఓబీసీ సత్యాగ్రహంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు పాల్గొనాలని మాజీ మంత్రి, భారాస ముఖ్య నాయకుడు వి.శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సత్యాగ్రహలో దేశవ్యాప్తంగా కులగణన చేసి రిజర్వేషన్స్ పై ఉన్న 50% సీలింగ్ ఎత్తివేయాలని బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఓబీసీ నేషనల్ ఫెలోషిప్ లను 5 వేలకు పెంచాలని డిమాండ్ చేయనున్నాం.

దేశవ్యాప్తంగా వెంటనే కులగణన చేసి, బీసీలకు న్యాయం చేకూర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో కూడా హైకోర్టు చెప్పినట్టు ప్రభుత్వం మూడు నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని కులాలగణన చేయాలని, 42% బీసీ రిజర్వేషన్స్ స్థానిక సంస్థలో అమలుచేయాలని, కులాల అభివృద్ధి కులగణనతోనే సాధ్యమని పేర్కొన్నారు. దేశ



వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతున్న ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ వారికి తమ సంపూర్ణ మద్దతునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్, జాతీయ కార్యదర్శి ఎన్.సాయికిరణ్, రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అభినేష్, బొమ్మ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడిని కలిసి ఓబీసీ సత్యాగ్రహకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## విద్యకు కూటమి సర్కారు అధిక ప్రాధాన్యం

- చదువుకుంటే ఏదైనా సాధ్యమే..
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- గురుకులాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

మైలవరం, మహానాడు:
విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్స్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్‌తో కలిసి మంత్రి ఉమ్మడి క్రిష్ణా జిల్లా మైలవరం మండలం, కుంట ముక్కల, రెడ్డి గూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలు సందర్శించారు.

తొలుత కుంటముక్కల పాఠశాలలో వరదలకు పడిపోయిన ప్రహరీ, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. కూలిపోయిన ప్రహరీని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గోడ నిర్మాణం పూర్తి అయ్యే లోపు రాత్రిపూట పాఠశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రెడ్డిగూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, గురుకులాల్లో బాలికలకు డిగ్రీ, ఐటీఐ కోర్సులు అందుబాటులోకి



తెస్తామని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల్ని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువు ఉంటే ఏదయినా సాధ్యమేనని, విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. కష్టపడి చదివి మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు.

## ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

- సంస్మరణ సభలో పలువురు వక్తలు

విజయవాడ, మహానాడు:
సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, అభ్యుదయ లౌకిక శక్తులకు తీరనిలోటు అని, ఆయన ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం 2/7 బ్రాడిపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సీతారామ్ ఏచూరి సంస్మరణ సభలో పాల్గొని, మాట్లాడారు. పాశం రామారావు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యునిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వుండి మతోన్మాద శక్తులను దాని ప్రమాదాన్ని ఎండగట్టడంలో ఎనలేని కృషి చేశారన్నారు. శాసన మండలి మాజీ సభ్యుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ బి.జె.పి ప్రమాదానికి వ్యతిరేకంగా, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, దేశ వ్యాపితంగా ఇండియా కూటమి నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన మరణం దేశ లౌకిక అభ్యుదయ శక్తులకు తీరని లోటన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశం గొప్ప వామపక్ష యోధున్ని కోల్పోయిందని ఆయన ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ భారత రాజ్యాంగ రక్షణకు లౌకిక విలువల పరిరక్షణకు దళిత, గిరిజన సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ యేచూరి పార్టీలోకి యువకులు, మహిళలు, దళితులు, గిరిజనులను నాయకత్వ స్థానాల్లోకి తీసుకరావడానికి ఎనలేని కృషి చేశారన్నారు.

ఈ సభలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు, పార్థసారథి, ఎల్, ఎస్ భారవి, సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై.రాధాకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎన్.భావన్నారాయణ, ఎమ్.ఎ.చిష్టి, అజయ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, కళ్యాణి, బి.లక్ష్మణరావు, ఎం.డి. అక్బర్, తదితరులు పాల్గొన్నారు.





సత్తెనపల్లి పట్టణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని మండపాల్లో స్వామి వారిని సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్ర మైన్స్ & జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రని విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- గణేశుని ఉత్సవాల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, మహానాడు:
నరసింహనాయునిపల్లె గ్రామంలో గురువారం రాత్రి గ్రామస్తుల ఆహ్వానం మేరకు దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గణేశుని ఉత్సవాలలో భాగంగా స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలంటే స్వామివారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. తుపాను వంటి విపత్కర పరిస్థితులలో సైతం రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతటి సాహసం చేశారో అందరం చూసామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని, ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. గ్రామంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, మహిళల ఆదరాభిమానాల నడుమ కోలాహలంగా లక్ష్మికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## ఏచూరి సీతారాంకు విప్లవ జోహార్లు

- బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ



అమరావతి,మహానాడు:
సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మృతిపై బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏచూరి పేదల పక్షాన దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలు పార్లమెంటు సాక్షిగా ఎండగట్టారని, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను సమస్యలపై ప్రభుత్వాలకు పరిష్కార మార్గాలు అందజేసే వారని, అటువంటి నాయకుని మృతి భారతదేశం అభివృద్ధికి, రాజకీయాలకు తీరనిలోటని శ్రీధర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖

















# అండగా ఉండేందుకు కదలిన దాతలు

## ● మంత్రి లోకేష్‌కు ప్రముఖుల విరాళాలు

అమరావతి, మహానాడు: వరద బాధితులకు అండగా నిలిచేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. వరద బాధితులను ఆదుకునేందుకు సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి విరాళాలు పలువురు ప్రముఖులు, వివిధ సంస్థల నిర్వాహకులు గురువారం అందజేశారు. విజయవాడకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత పి.శివకుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన బి.సునీల్ రూ.10 లక్షలు, కాకినాడకు చెందిన సత్య స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ రూ.5 లక్షలు, మంగళగిరికి చెందిన వైసీపీ నేత, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు రూ.5 లక్షలు, బద్వేలుకు చెందిన చెరుకూరి రవి కుమార్ రూ.5 లక్షలు, కడపకు చెందిన తేరకండ్ల కృష్ణారెడ్డి రూ.5 లక్షలు, కురుపాంకు చెందిన వైరిచర్ల విరేష్ చంద్రదేవ్ రూ.5 లక్షలు, విశాఖకు చెందిన ఐవీవై ఓవర్ సీస్ కన్సల్టెన్సీ అధినేత బి.రామ్ కుమార్ రూ.5 లక్షలు, కందుకూరుకు చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అధినేత కొల్లూరి కొండయ్య రూ.50 వేలు, కందుకూరు ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.1.50 లక్షలు, తిరుపతికి చెందిన శ్రీ గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యజమాని ఎన్.మాధవి రూ.2 లక్షలు, చింతలపూడికి చెందిన మద్దిపూడి శ్రీనివాసరావు చౌదరి రూ.1,35, 136, విజయవాడకు చెందిన బొర్రా రాధాకృష్ణ రూ.లక్ష, అమలాపురానికి చెందిన మెట్ల రమణబాబు రూ.లక్ష, తిరుపతికి చెందిన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు రూ.1,16,700, గురజాల నియోజకవర్గం జానపాడుకు చెందిన వున్నం విజయ్ ఆధ్వర్యంలో డీడీసీ యూత్ వినాయకుడి లడ్డూవేలం పాట నగదు రూ.55 వేలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, వరద బాధితుల కోసం సీఎం చంద్రబాబు నాయుడును కలిసి విరాళం అందించిన అనంతరం మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, సినీ హీరోలు విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ.





















జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ||

## వరద బాధితులకు తెలుగుయువత నేత రవికుమార్ 5 లక్షల విరాళం

- బద్వేల్‌లో పార్టీ పనితీరు మంత్రి లోకేష్‌కు వివరించిన చెరుకూరి

విజయవాడ,మహానాడు:

కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత నేత చెరుకూరి రవి కుమార్.. విజయవాడ సెక్రటేరియట్‌లో మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి బద్వేల్ నియోజకవర్గంలోని సమస్యలను, కార్యకర్తలు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యల గురించి వివరించారు.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు నియోజక వర్గంలో టీడీపీ కార్యకర్తలు అనేక ఇబ్బంది పడ్డారని, వారికి తాను అండగా నిలిచి తిరిగి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగిరేవరకూ విశ్రమించనని ఈ సందర్భంగా రవికుమార్ మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో తిరిగి టీడీపీ గెలిచేలా కృషి చేస్తానని చెప్పారు.

ఈ సందర్భంగా రవికుమార్‌ను లోకేష్ అభినందించారు. వరదలకు అతలాకుతలమైన వరద బాధితులకు, తన వంతు ఆర్థిక సహాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కు అంద జేశారు.



# జగన్ అనాలోచిత నిర్ణయాలు - లోకేష్ దిద్దుబాటు చర్యలు

- కనీస అవగాహన లేకుండా ఒకేసారి వెయ్యి స్కూళ్ల లో సిబిఎస్ఈ పరీక్షా విధానం
- బోధించే టీచర్లు లేకుండానే పబ్లిసిటీ కోసం వైసీపీ ప్రభుత్వ హడావుడి నిర్ణయాలు
- ఇంటర్నల్ అసెస్మెంట్ లో విస్తుపోయే నిజాలు
- ఇంటర్నల్ అసెస్మెంట్లో 90 శాతం విద్యార్థులు ఫెయిల్
- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంత్రి లోకేష్ కీలక నిర్ణయం
- ఆ 1000 స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టేట్ బోర్డు విధానంలో పరీక్షలు రాసేందుకు వెసులుబాటు
- 2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మార్పులు
- విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు



అమరావతి, మహానాడు:

గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, పబ్లిసిటీ పిచ్చ విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఒక్కసారిగా వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానానికి మార్చింది. రాష్ట్ర పరీక్షలుకు, సిబిఎస్ఈ పరీక్షా విధానానికి వ్యత్యాసం ఉంటుంది. ఉపాధ్యాయులు సిబిఎస్ఈ పరీక్షా విధానంలో భోధన చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే విద్యార్థులను కూడా ఫౌండేషన్ స్థాయి నుండే సిబిఎస్ఈ పరీక్షా విధానానికి సన్నద్ధం చెయ్యాల్సి ఉంటుంది. కానీ అటువంటి చర్యలు ఏమీ చేపట్టకుండానే నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానం లోకి మార్చాలని నిర్ణయం తీసుకొని హడావిడిగా అమలు చేశారు.

ఈ ఏడాది ఈ వెయ్యి స్కూల్స్‌లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తరువాత సిబిఎస్ఈ సమస్యను అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సిబిఎస్ఈ పరీక్షా విధానం అమలు పై ఉన్నత అధికారులతో అనేక సమీక్షలు నిర్వహించిన తరువాత మంత్రి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్మెంట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

సుమారుగా 80 వేల ట్యాబ్ లతో దేశంలో మొదటి సారి ఇంటర్నల్ అసెస్మెంట్ నిర్వహించింది విద్యా శాఖ. అయితే ఈ పరీక్షల ఫలితాలతో విస్తుగొలిపే నిజాలు బయటపడ్డాయి. 90 శాతం విద్యార్థులు ఇంటర్నల్ అసెస్మెంట్ లో ఫెయిల్ అయ్యారు. 326 స్కూళ్ల లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. 1- 25 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 556, 26- 50 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 66, 51-75 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 37, 76-99 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 14, 100 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 1.

77,478 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్ష రాయగా 59,518 మంది టెస్ట్ లో ఫెయిల్ అయ్యారు.

మ్యాథ్స్ పరీక్ష 77,478 మంది రాయగా 56,213 మంది టెస్ట్ లో ఫెయిల్ అయ్యారు. సైన్స్ 77,478 రాయగా 49,410 మంది పరీక్షలో ఫెయిల్ అయ్యారు. సోషల్ స్టడీస్ లో 77,478 మంది పరీక్ష రాయగా 48,766 మంది ఫెయిల్ అయ్యారు. సిబిఎస్ఈ పరీక్షా విధానం బోధించే శిక్షణ ఉపాధ్యాయులకు ఇవ్వలేదు, విద్యార్థులు సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాసి పాస్ అయ్యే పరిస్థితి లేదు. ఇంటర్నల్ అసెస్మెంట్ లో వచ్చిన ఫలితాలను విద్యశాఖ ఉన్నతాధికారులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో చర్చించిన తరువాత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ 1000 స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టేట్ బోర్డు విధానంలో పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పించాలని మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు.

2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

సిబిఎస్ఈ పరీక్షా విధానంలో ఫెయిల్ అయితే విద్యార్థులపై ఆ ప్రభావం ఎక్కువ ఉంటుంది, మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారు. సమాజం వారిని ఫెయిల్యూర్స్ గా చూస్తుంది. అందుకే విద్య శాఖలో తీసుకునే ప్రతి నిర్ణయం ఆలోచించి తీసుకోవాలని లోకేష్ అధికారులతో అన్నారు.

2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండి పరీక్షా విధానంలో తీసుకొచ్చే మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సామర్థ్య పెంపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. టోఫెల్ టీచ్ చేసే టీచర్లు లేకపోయినా టోఫెల్ తీసుకొచ్చాం అని చెప్పుకోవడం, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే ఐబి సిలబస్ తీసుకొచ్చేస్తున్నాం అంటూ పబ్లిసిటీ ఇలా ఒక్కటేంటి విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా 5 ఏళ్ల పాలనలో లక్షల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోయారు.

విద్య వ్యవస్థలో హడావిడి నిర్ణయాల వలన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరమైన సమూల మార్పులు విద్యాశాఖలో తీసుకొచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చెయ్యాలని లోకేష్ అధికారులను ఆదేశించారు.

# గుంటూరు జిల్లాలో తుపాను నష్టం రూ.108 కోట్లు

- కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

గుంటూరు, మహానాడు:

జిల్లాలో వరద ముంపు వల్ల వ్యవసాయ, ఉద్యాన, చేనేత ఇతర రంగాలకు, మౌలిక సౌకర్యాలకు జరిగిన నష్టాలు, పునరావసం, రెస్క్యూకు రూ. 108 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అవసరమని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీంకు వివరించారు.

గురువారం సెంట్రల్ టీం (ఐఎంసీటీ) సభ్యులు జిల్లాలో ముంపునకు గురైన ప్రాంతాలలో పర్యటించారు. తొలుత ఐఎంసీటీ సభ్యులు కలెక్టరేట్ ఎస్.ఆర్.శంకరన్ హాలులో రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, చేనేత జౌళి శాఖ, రహదారులు, భవనాలు శాఖ, జాతీయ రహ దారులు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల, వైద్యారోగ్య శాఖలు వరద ముంపు వలన జరిగిన నష్టాలు, రెస్క్యూ, పునరావాస సహాయక చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు వరద ముంపు వలన నీట మునిగిన పొలాలు, ధ్వంసమైన రహదారులు, మంచినీటి పథకాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థ, పశువులకు జరిగిన నష్టం, బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు, సహాయక చర్యలు తదితర అంశాలను ఛాయా చిత్రాల ప్రదర్శనతో వరద నష్ట తీవ్రతను కేంద్ర అధికారుల బృందానికి వివరించారు.





కలెక్టరేట్‌లోని మిని శంకరన్ హాలులో ఐఎంసీటీ సభ్యులు కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో వరద ముంపుపై కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా అధిక వర్ష పాతం, ఎగువ నుంచి కృష్ణా నదికి భారీ మొత్తంలో వరద నీరు రావడంతో నదీ తీరంలోని లంక గ్రామాలకు నీరు చేరిందని వివరించారు. భారీ వర్షం, వరద ముంపు వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు, మత్స్య , చేనేత రంగానికి అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని, ముంపునకు గురయ్యి పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో గృహాలు, రహ దారులు, చిరువ్యాపారుల వస్తువులు దెబ్బతిన్నాయన్నారు.

జిల్లాలో ఆగస్టు 30, 31 తేదీల్లో భారీగా వర్షం కురిసిందని, 24 గంటల వ్యవధిలో సుమారు 220.3 ఎంఎం వర్షం కురిసిందని, దీనితో పాటు కృష్ణా నదికి గతంలో ఎప్పుడు లేని విధంగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందన్నారు. దీనితో 11 మండలాల్లోని 25 గ్రామాలు, 4 పట్టణాల్లోని 38 వార్డులు వరద ముంపునకు గురయ్యాయన్నారు.

కృష్ణా నదికి సమీపంలోని తుళ్ళూరు, మంగళగిరి, కొల్లిపర మండలాల్లోని గ్రామాలు పూర్తిగా నీరు చేరటంతో పాటు, పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరదల వలన ఏడుగురు చనిపోయారని, ముంపు ప్రాంతాల నుంచి 3091 మందిని రెస్క్యూ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 43 పునరావ కేంద్రాలను రెండు నుంచి ఆరు రోజుల వరకు నిర్వహించామని వివరించారు. ప్రతిరోజు 7365 మందికి ఆహారం అందించామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 11863 కుటుంబాలకు నష్టం జరిగిందని, పూర్తిగా 21 పక్కా, 13 కచ్చా ఇళ్ళకు, పాక్షికంగా 77 పక్కా, 453 కచ్చా, 287 పూరి గుడిసెలకు, 115 పశువుల పాకలకు నష్టం జరిగిందన్నారు.

ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో వరద ముంపు వలన వ్యవసాయ పంటలు 29882 హెక్టార్లలో వరి, 2430 హెక్టార్లలో ప్రత్తి, 688.6 హెక్టార్లలో మినుము, ఇతర పంటలు మొత్తం కలిపి 33210.6 హెక్టార్లలోని పంటలు నీట మునగటంతో 49961 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. వరద నీటిలో నాలుగు నుంచి ఎనిమిది రోజులు ప్రత్తి, కాటన్ నీటమునగటం వలన పంటలకు పూర్తి నష్టం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారన్నారు. ఉద్యానశాఖ కు సంబంధించి అరటి, కురగాయలు, పసుపు, మిరప, బొప్పాయి, కంద తదితర పంటలు 4058.86 హెక్టార్లు నీట మునిగాయని, 6030 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. పాలిచ్చే పశువులతో పాటు, మేకలు, గొర్రెలు, కోళ్ళు చనిపోవటం వలన రూ. 142 లక్షల నష్టం జరిగిందన్నారు.

మత్స్యశాఖకు సంబంధించి వలలు పాడైపోయి రూ.9.50 లక్షల వరకు నష్టం జరిగిందన్నారు. చేనేత కు సంబంధించి మంగళగిరిలో వరద నీటిలో గుంట మగ్గాలు మునిగిపోవటం వలన మగ్గాలు పూర్తిగా పాడై పోవటంతో పాటు మెటీరియల్‌కు నష్టం జరిగిందన్నారు. యాన్, మగ్గాలు, ఇతర మెటీరియల్ కు సంబంధించి రూ.59.37 లక్షల నష్టం జరిగిందన్నారు. మౌలిక సౌకర్యాలకు సంబంధించి గుంటూరు ఛానల్‌తో పాటు ఉన్న ఇతర మైనర్, కెడబ్ల్యు డీ కెనాల్స్ డ్రైన్స్‌లో సామర్థ్యానికి మించి వరద నీరు ప్రవహించటం వలన 237 ప్రాంతాలలో గండ్లు పడటంతోపాటు, షెట్టర్లు మరమ్మత్తులకు గురయ్యాయని తాత్కాలిక మరమ్మతులకు రూ. 1272.84 లక్షలు, శాశ్వత మరమ్మతులకు రూ.4216.50 లక్షలు ఆర్థిక సహాయం అవసరమని తెలిపారు.

రహదారులకు సంబంధించి 303.559 కి.మీ పాడైపోయాయని, దీనికి రూ.15881.00 లక్షల నగదు అవసరం అవుతుందన్నారు. జాతీయ రహదారి ఖాజా టోల్ ప్లాజా వద్ద భారీగా నీరు చేసి ఆగష్టు 31వ తేది సాయంత్రం నుంచి సెప్టెంబరు 1వ తేదీ ఉదయం వరకు రాకపోకలకు ఇబ్బంది కలిగిందన్నారు. పంచాయితీ రాజ్ కు సంబంధించి 1671 కి.మీలకు నష్టం జరిగిందన్నారు.

మంచినీటి పథకాలకు , శాశ్వత రెస్టోరేషన్ కొరకు రూ.4760.00 లక్షలు అవసరం అవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రహదారులు, వాటర్ సప్లైయి, డ్రైయిన్లకు గుంటూరు నగరపాలక సంస్థకు రూ.2.24 కోట్లు, ఎంటీఎంసీకి రూ.11.36 కోట్లు నష్టం జరిగిందన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి పోల్స్, వైర్లు, ఇతర పరికరాలకు రూ.122.37 లక్షల నష్టం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెస్క్యూ, పునరావాసం కొరకు రూ. 354.67 లక్షలు అవసరం వుందన్నారు. ఇళ్ళు, ఇంటిలో సామన్లు, జీవనోపాధులకు జరిగిన నష్టాలకు, రూ.721.42 లక్షలు, అగ్రికల్చర్, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, చేనేత పరిశ్రమలకు జరిగిన నష్టాలకు రూ.6567.27 లక్షలు, మౌలిక సౌకర్యాలు రహదారులు, ఇరిగేషన్, మంచినీటి పథకాలు, విద్యుత్, పురపాలక శాఖ రూ.3134.40 లక్షలు తక్షణ సహాయం అవసరమని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. నష్టాల ఎన్యూమరేషన్ ప్రతిపాదనలకు సంబంధించి కేంద్ర బృందం సభ్యులు పలు సూచనలు చేశారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వ ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసీటీ) సభ్యులు అగ్రికల్చర్, ఫార్మర్ శాఖ డైరక్టర్ డా. ఎఎల్ వగ్మేర్, ఆర్థిక మంత్రిత్వ ఎక్స్‌పెండీచర్ శాఖ కన్సల్టెంట్ ఆర్ బి కాల్, రూరల్ డెవల్మెంట్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్ కుమార్, కలెక్టర్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో గుంటూరు ఛానల్‌కు పడిన గండి, డీబీ పాలెం, వెంకటకృష్ణాపురంలో నీట మునిగిన పొలాలను, ఎంటీఎంసీ పరిధిలోని మంగళగిరి పట్టణంలో దింపుడు కల్లాం కాలనీలో వరద ముంపులో మునిగి పాడైపోయిన గుంత మగ్గాలను, చేనేత ఉత్పత్తులను, తాడేపల్లిలో మహనాడు కాలనీలో కృష్ణా నదికి సమీపంలో వరద ముంపుకు గురై దెబ్బ తిన్న ఇళ్ళను పరిశీలించారు.




పెదకాకాని మండలంలో వెంకటకృష్ణాపురంలో వరద ముంపునకు గురై పాడైపోయిన వరి కంకులు, ప్రత్తి , నూగులు, మినప మొక్కలను కేంద్ర బృందానికి బాధిత రైతులు చూపించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జూన్ నెలలో నాట్లు వేయగా జూలైలో వర్షాలు వచ్చి నష్టం జరిగిందని, వెంటనే మరలా నాట్లు వేయగా వరద ముంపు వచ్చి పూర్తిగా పాడైపోయాయన్నారు. పెదకాకాని మండలంలో ఎక్కువుగా కౌలు రైతులు సంవత్సరానికి రూ.30 నుంచి 38 వేల వరకు పొలాలు కౌలు తీసుకొని పంటలు సాగు చేస్తున్నారని, ఇప్పటి వరకు ఒక ఏకరాకు పంటల సాగుకు రూ. 15 నుంచి 20 వేల వరకు ఖర్చు చేయటం జరిగిందని, వరద ముంపు వలన మొత్తానికి నష్టం జరిగిందన్నారు.

ముంపునకు గురైన నేలలో వచ్చే డిసెంబరు వరకు ఎటువంటి పంటలు సాగు చేయటం కుదరదని మరలా రబీలోనే పంటల సాగు చేయటానికి వీలు ఉంటుందని, వరద ముంపు వలన నష్టపోయిన వారికి తక్షణమే ఆర్థిక సహాయం చేస్తేనే రైతులు కోలుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మంగళగిరి దింపుడు కళ్ళం ప్రాంతాల్లోని చేనేత కార్మికులు మాట్లాడుతూ వరద ముంపు వలన గుంత మగ్గాల్లోకి నీరు రావటంతో పాటు, నిల్వ ఉన్న చేనేత సరుకు పూర్తిగా పాడైపోయిందని, నష్టపోయిన సరుకుకు, మగ్గాలకు నష్ట పరిహారం అందించాలన్నారు. మగ్గం గుంతల్లో నీరు చేరటం వలన నెల వరకు నేత పని చేయటం కుదరదని జీవనోపాధికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

మంగళగిరి కొండ ప్రాంతం నుంచి నీరు పట్టణం లోకి రాకుండా ప్రత్యేకంగా వరద కాలువలు నిర్మించి నీటిని వెలుపలికి పంపాలని, గుంత మగ్గాలు ఉన్న వారికి స్టాండ్ మగ్గాలు అందించేందుకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర బృందానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పంటలతో పాటు, చేనేత రంగానికి, ఇళ్ళకు, మౌలిక సౌకర్యాలకు జరిగిన నష్టాలను కేంద్ర బృందానికి పూర్తి స్థాయిలో వివరించామని తెలిపారు.

అనంతరం తాడేపల్లి పట్టణంలోని మహానాడు కాలనీలోని వరద ముంపు బాధితులతో కేంద్ర బృంద సభ్యులు మాట్లాడారు. వరద ముంపు వల్ల ఇళ్ళకు జరిగిన నష్టాన్ని, ఇంటిలోని సామగ్రిని పరిశీలించారు. వరదల వల్ల ప్రతి ఇంటికి జరిగిన నష్టాలను జిల్లా యంత్రాంగం తమ దృష్టికి తీసుకువచ్చారని, వాస్తవికతను పరిశీలించి ఆర్థిక సహకారం అందించేందుకు పర్యటిస్తున్నట్లు కేంద్ర బృంద సభ్యులు వారికి తెలిపారు. అన్ని విధాలా మహానాడు కాలనీ వాసులను ఆదుకుంటామని తెలిపారు. అధైర్యపడవద్దని కేంద్ర బృంద సభ్యులు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు ఆర్ డి ఓ శ్రీకర్, జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ ఉప సంచాలకులు రవీందర్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ వనజ, జిల్లా మత్స్య శాఖ అధికారి గాలి దేముడు, జలవనరుల శాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఆర్ అండ్ బీ ఎస్ ఈ శ్రీనివాస మూర్తి, జిల్లా పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, జిల్లా ఆర్ డబ్ల్యు యు ఎస్ఈ సురేష్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, డ్వామా పీడీ ఉమాదేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాంసుందర్, ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, ఎస్ పీ డీ సీ ఎల్ ఎస్ఈ విజయకుమార్, జిల్లా ప్రణాళిక అధికారి శేషశ్రీ, తదితరులు పాల్గొన్నారు.









పెదకాకాని మండలం, వెంకటకృష్ణాపురం, దేవరాయబొట్లపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను, గుంటూరు ఛానెల్‌ను గురువారం పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించిన మంత్రిత్వ కేంద్ర అధికారుల బృంద సభ్యులు, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి

11

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 ‖



## తెలుగు రాష్ట్రాల్లో వరద బాధతుల

# సహాయార్థం ప్రొడ్యూసర్స్ అసోసియేషన్

భారీ వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టంతో బాధపడుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వారికి అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సభ్యులు. తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు తమ వంతు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో పాత్రికేయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. నటుడు, నిర్మాత ప్రభాకర్ మాట్లాడుతూ – తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు వరదల కారణంగా సర్వస్వం కోల్పోయారు. ఈ వరదలకు సంబంధించిన వార్తలు చూస్తున్నప్పుడు చాలా బాధగా అనిపించింది. వరద బాధితులను ఆదుకునేందుకు మన నాయకులు ఎంతో కష్టపడుతున్నారు. మమ్మల్ని ఆదరిస్తున్న ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మా వంతు సహాయం చేయాలని అనుకున్నాం. మా తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారితో మాట్లాడి సీరియల్స్ నిర్మించే ప్రతి ప్రొడ్యూసర్ తమకు చేతనైనంత విరాళం ఇవ్వాలని కోరాం. అందరూ సహృదయంతో స్పందించారు. తమకు వీలైనంత సాయం చేశారు. మేము గతంలో కరోనా టైమ్ లో కూడా సహాయ కార్యక్రమాలు చేశాం. ఇకపైనా సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ముందుకొస్తాం. మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెబుతున్నాం అన్నారు.



## మట్కా హైదరాబాద్‌లో ఫైనల్ షెడ్యూల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'మట్కా' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్ లో నిర్మిస్తున్నారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో వరుణ్ తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన వరుణ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాఫీగా సాగుతున్నాయి. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో రాబోతున్నాయి.



## 'భలే ఉన్నాడే' ఫ్యామిలీ అంతా కలిసి

# చూడదగ్గ సినిమా : డైరెక్టర్ మారుతి

యంగ్ హీరో రాజ్ తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. 'భలే ఉన్నాడే' తో టీమ్ అంతా ఏడాదిన్నరగా జర్నీ అవుతున్నారు. ఈ సినిమాతో అందరికీ ఒక ఎమోషనల్ కనెక్షన్ ఉంది. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అనే ఎక్సైట్ మెంట్ తో అందరూ వర్క్ చేశారు. ఈ సినిమాతో ఒక కొత్త టీం స్క్రీన్ మీదకు రావడం చాలా హ్యాపీగా ఉంది. డైరెక్టర్ గా శివ సాయి, హీరోయిన్ గా మనీషా, ప్రొడ్యూసర్ గా కిరణ్, ఇలా కొత్త టీం పరిచయం అవుతున్నారు. డెఫినెట్ గా ఈ సినిమా డిసప్పాయింట్ చేయదు. ఎప్పుడో వచ్చిన ఒక థాట్ ని సాయికి చెప్తే దాన్ని చాలా అద్భుతంగా మలిచి ఈ సినిమాని చేశాడు. ఇలాంటి పాయింట్ ని ఫ్యామిలీ అంతా చూసే విధంగా మలిచాడు. నేను సలహాలు ఇవ్వడం వరకే గాని నిజానికి కష్టపడిందంతా టీమే. నిర్మాతలు చాలా ఇష్టంతో ఈ సినిమా చేశారు. చాలా మంచి టీం ఇది. వీళ్ళ కష్టానికి తగిన ఫలితం మంచి హిట్ ద్వారా వస్తుందని బలంగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో కథ మాటలు సాంగ్స్ డైలాగ్స్ ఎమోషన్స్ అన్ని పక్కాగా కుదిరాయి. మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ప్రజెంట్ జనరేషన్ లో ఈ ప్రాబ్లం ఉంది. దీన్ని ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూసే విధంగా డైరెక్టర్ సాయి చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశాడు. ఆడియోస్ అందరికీ థాంక్స్ చెప్తున్నాను. ఇలాంటి సినిమాని ఎంకరేజ్ చేయండ. మీరు ఎంకరేజ్ చేస్తేనే ఒక కొత్త టీం కి ఉత్సాహంగా ఉంటుంది. 13వ తేదీన సినిమా రిలీజ్ అవుతుంది. ఫ్యామిలీస్ తో వెళ్లి చూడండి. రాజ్ తరుణ్ సినిమాని చాలా కష్టపడి చేశాడు. ఈ టీమ్ అందరినీ ఎంకరేజ్ చేయండి. అందరికీ థాంక్యు సో మచ్' అన్నారు.

# మేకర్స్‌కు మహేష్ రిక్వెస్ట్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. 2024లో సంక్రాంతికి గుంటూరు కారం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. మిక్స్ డ్ టాక్ అందుకున్నా భారీ వసూళ్లను సాధించింది. అయితే మహేష్ తన నెక్స్‌ట్ మూవీ దర్శక ధీరుడు రాజమౌళితో చేయనున్నారు. ఆ భారీ ప్రాజెక్ట్ నుంచి అఫీషియల్ గా ఎలాంటి అనౌన్స్‌మెంట్స్ రాకపోయినా.. ఏదో ఒక వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. అయితే ఈ సినిమా కోసం మహేష్ బాబు.. భారీగా మేకోవర్ చేసుకుంటున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. లాంగ్ హెయిర్, గుబురు గడ్డంతో ఇప్పటికే అనేక సార్లు కనిపించారు. దీంతో మహేష్‌బాబు 29వచిత్రంలో ఇప్పటి వరకు ఎన్నడూ చూడని లుక్ లో సందడి చేయనున్నట్లు అర్థమవుతోంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఆ సినిమా.. పాన్ ఇండియా లాంగ్వేజెస్ తో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల అవ్వనుంది. దుర్గా ఆర్ట్స్ పై నిర్మాత కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో రూపొందించనున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మహేష్ బాబు.. ఇప్పటి వరకు ఒక్క బాలీవుడ్ మూవీలో కూడా నటించలేదన్న విషయం తెలిసిందే. దీంతో రాజమౌళి తీయబోయే సినిమాతోనే బీటౌన్ లోకి ఎంట్రీ ఇవ్వాలని మన సూపర్ స్టార్ నిర్ణయం తీసుకున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే తాను ఇప్పటికే నటించిన సినిమాలను హిందీలోకి డబ్ చేయవద్దని ఆయా చిత్రాల నిర్మాతలను మహేష్ కోరారట. ఇప్పుడు ఈ విషయంలో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అయితే మహేష్ బర్త్ డే రోజు.. రాజమౌళి ఏదైనా అప్‌డేట్ ఇస్తారేమోనని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూశారు. ఆ రోజు ఎలాంటి అప్‌డేట్ రాలేదు. దీంతో నిరాశ చెందారు. కానీ తమ ఫేవరెట్ హీరో.. పాన్ వరల్డ్ రేంజ్‌లో సందడి చేయనున్నారని ఖుషీ అవుతున్నారు.



## శర్వాతో సంయుక్త

చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్ కు జోడిగా సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144